## అసలైన ఎన్‌సీపీ మాదే

ముంబయి, జూలై 5 : మహారాష్ట్రలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలో చెలరేగిన కల్లోలం బుధవారం నాడు పతాక స్థాయికి చేరుకుంది. పార్టీ ఎమ్మెల్యేలతో ఎన్‌సీపీ చీఫ్ శరద్ పవార్, చీలక వర్గం నేత అజిత్ పవార్ వేర్వేరుగా సమావేశం ఏర్పాటు చేసి బలప్రదర్శనకు దిగారు. ఎమ్మెల్యేలతో సమావేశమైన వెంటనే క్షణం కూడా ఆలస్యం చేయకుండా తనకున్న ఎమ్మెల్యేల బలంతో అజిత్ పవార్ ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించారు. నిజమైన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ గుర్తు తమదేనని ఈసీకి దాఖలు చేసిన పిటిషన్‌లో అజిత్ పవార్ క్లెయిమ్ చేశారు. మొత్తం 53 మంది ఎమ్మెల్యేలలో 35 మంది ఎమ్మెల్యేల బలం తనకుందని ఈసీ దృష్టికి తెచ్చారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఎన్‌సిపి అధ్యక్షుడిగా శరద్ పవార్‌ని తొలగిస్తున్నట్లు అజిత్ పవార్ బుధవారం ప్రకటించారు. ఎన్‌సిపి అధ్యక్షుడిగా తాను కొనసాగనున్నట్లు ఎలక్షన్ కమిషన్‌కు తెలిపారు. గత ఆదివారం తన బాబాయి,. ఎన్‌సిపి అధ్యక్షుడు శరద్ పవార్‌పై తిరుగుబాటు బావుటా ఎగురవేసిన అజితపవార్, ఎనిమిది మంది ఎమ్మెల్యేలతో కలిసి బిజెపితో చేతులు కలిపిన సంగతి తెలిసిందే. ఆ వెంటనే మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. మిగిలిన ఎన్‌సిపి ఎమ్మెల్యేల మద్దతు కోరుతూ బుధవారం అజిత్ పవార్ బాంద్రాలో సమావేశాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మొత్తం 29 మంది ఎమ్మెల్యేలు హాజరైనట్లు సమాచారం. శరద్ పవార్ సమావేశానికి కేవలం 17 మంది ఎమ్మెల్యేలు మాత్రమే హాజరయ్యారు. ఎన్‌సిపిలో మొత్తం 53 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పేరు, గుర్తు తమవేనని కలెయిమ్ చేస్తూ అజిత్ పవార్ వేసిన పిటిషన్ భారత ఎన్నికల సంఘానికి అందినట్లు ఈసీ వర్గాలు తెలిపాయి. 9 మంది ఎమ్మెల్యేలపై అనర్హత ప్రక్రియను ప్రారంభించినట్లు జయంత్ పాటిల్ నుంచి కేవియట్ కూడా అందిందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. దీనికి ముందు, పార్టీ ఎమ్మెల్యేలతో జరిగిన సమావేశంలో శరద్ పవార్‌పై అజిత్ పవార్ ఘాటు విమర్శలకు దిగారు. మీరు నన్ను అందరిముందు విలన్‌గా చూపించారని శరద్ పవార్‌పై విమర్శలు గుప్పించారు. ఇప్పటికీ మీరంటే నాకు గౌరవం ఉంది. మీరే చెప్పండి...ఐఏఎస్ అధికారులు 60 ఏళ్లకు పదవీ విరమణ చేస్తున్నారు. రాజకీయాల్లో కూడా బీజేపీ నేతలు 75 ఏళ్లకు రిటైర్ అవుతున్నారు. ఎల్.కె.అడ్వాణి, మురళీ మనోహర్ జోషిలను ఉదాహరణగా తీసుకోండి. కొత్త జనరేషన్ ఎదిగేందుకు అవకాశం ఇవ్వండి. మీ ఆశీస్సులు మాకు ఇవ్వండి. మీ వయస్సు 83. ఇప్పటికైనా ఆగరా? మీరు మాకు ఆశీస్సులు ఇస్తే, మీరు చిరకాలం ఆయురారోగ్యాలతో ఉంటాలని మేము భగవంతుని ప్రార్థిస్తామని అజిత్ అన్నారు.

## గుర్తు ఎక్కడికీ పోదు..

ముంబయి, జూలై 5 : నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ గుర్తు తమతోనే ఉందని, ఎక్కడికీ పోలేదని ఆ పార్టీ చీఫ్ శరద్ పవార్ అన్నారు. తమను అధికారంలోకి తీసుకువచ్చిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు తమవెంటే ఉన్నారని తెలిపారు. ముంబైలోని వైబీ చవాన్ సెంటర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీని చీల్చేందుకు నిర్ణయించుకున్న ఎమ్మెల్యేలను తాము పరిగణనలోకి తీసుకోమని చెప్పారు. అజిత్ పవార్ వర్గం ఎలాంటి విధివిధానాలను పాటించలేదని పవార్ స్పష్టం చేశారు. అజిత్ పవార్‌కు ఏదైనా సమస్య ఉంటే నన్ను సంప్రదించాల్సింది. ఆయన మనస్సులో ఏదైనా ఉంటే ఆ ఆలోచన నాతో పంచుకుని ఉండొచ్చని పవార్ అన్నారు. బీజేపీపై తీవ్ర స్థాయిలో పవార్ మండి పడ్డారు. ఎన్‌సీపీ అవినీతి పార్టీ అని మాట్లాడిన బీజేపీ ఇప్పుడు ఎన్‌సీపీని ఎందుకు ప్రభుత్వంలో చేర్చుకుందని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఉద్ధవ్ థాకరే విషయంలో జరిగినదే ఇప్పుడు కూడా పునరావృతమైందని బీజేపీని తప్పుపట్టారు. తమకు ఎలాంటి అధికార దాహం లేదని, ప్రజల కోసం తాము పనిచేస్తూనే ఉంటామన్నారు. ఇవాళ యావత్ దేశం మహారాష్ట్ర పరిణామాల వైపే చూస్తోందని, ఇవాళ తాము ఏర్పాటు చేసిన ఎన్‌సీపీ సమావేశం చారిత్రాత్మకమని చెప్పారు. తమ మార్గంలో ఎన్ని అవరోధాలు ఎదురైనా నదురూబెదురూ లేకుండా ముందుకు వెళ్తామన్నారు. తన రాజకీయ జీవితంలో ఎన్నో ఎన్నికలను చూశానన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరినీ కలుపుకొని వెళ్తామని చెప్పారు. సిక్‌లోని పార్టీ కార్యాలయాన్ని వాళ్లు (అజిత్ వర్గం) స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నించారని పవార్ విమర్శించారు.

## బీజేపీకి ప్రజలే బుద్ధి చెబుతారు

న్యూఢిల్లీ, జూలై 5 : దేశంలో నిత్యావసర ధరలు పెరిగిపోవడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఆందోళన వ్యక్తం చేశారు. ధరలు మిన్నంటడానికి మోదీ సర్కారే కారణమని బుధవారం ట్విటర్ వేదికగా ఆరోపించారు. అంతేకాకుండా నిరుద్యోగ సమస్యతో యువత ఇబ్బందులు ఎదుర్కొంటోందని అన్నారు. దేశంలో ద్రవ్యోల్బణం పెరగడానికి కేంద్ర ప్రభుత్వమే కారణమంటూ మండిపడ్డారు. ఈ వైఫల్యాల కారణంగా వచ్చే ఏడాది ఎన్నికల్లో బీజేపీ గద్దె దిగడం ఖాయమన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఓటేసి ప్రజలే సరైన సమాధానం చెబుతారన్నారు. మోదీ సర్కార్ సామాన్యుల పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని.. అందువల్లే కూరగాయల ధరలు మిన్నంటాయన్నారు. ''దేశవ్యాప్తంగా నిరుద్యోగ రేటు 8.45 శాతం పెరిగింది. గ్రామాల్లో 8.73 శాతానికి చేరుకుంది. ఉపాధి హామీ పథకం డిమాండ్ గరిష్ఠ స్థాయికి చేరుకున్నా.. పనులు కల్పించడం మాత్రం ప్రభుత్వం విఫలమైంది. దీంతో గ్రామీణ కూలీ రేటు కూడా తగ్గింది. ప్రధాని మోదీ ప్రకటనలతో ప్రభుత్వ వైఫల్యాలను దాచిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి వైఫల్యాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెబుతారు'' అని విమర్శించారు.

## ఎల్వీఎం3 రాకెట్‌తో చంద్రయాన్-3 అనుసంధానం..

శ్రీహరికోట, జూలై 5 : చంద్రయాన్-3 స్పేస్‌క్రాఫ్ట్‌ను ఈనెల 13వ తేదీన ఇస్రో ప్రయోగించనున్న విషయం తెలిసిందే. ఆ ప్రయోగం కోసం పనులు వేగవంతం అయ్యాయి. చంద్రయాన్ పేలోడ్ ఉన్న క్యాప్సూల్‌ను.. జీఎస్ఎల్వీ రాకెట్‌తో ఇవాళ అనుసంధానం చేశారు. దీనికి సంబంధించిన వీడియోను ఇవాళ ఇస్రో తన ట్విట్టర్ ఖాతాలో పోస్టు చేసింది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ సెంటర్ నుంచి ఆ రాకెట్ను ప్రయోగించనున్నారు. సతీశ్ ధావన్ సెంటర్ వద్ద ఎల్వీఎం-3తో చంద్రయాన్ క్యాప్సూల్‌ను జత చేసినట్లు ఇస్రో తెలిపింది. దీంతో దాదాపు చంద్రయాన్-3 కీలక పనులన్నీ ముగిశాయి. హెవీ రాకెట్‌తో పేలోడ్‌ను జత చేయడమే కీలకమైన పని. చంద్రయాన్-3 స్పేస్‌క్రాఫ్ట్ సుమారు 3900 కేజీల బరువు ఉంటుంది. తొలుత యూఆర్ రావు శాటిలైట్ సెంటర్లో పేలోడ్ను క్యాప్సూల్ చేశారు. ఆ తర్వాత దాన్ని ప్రత్యేక వాహనంలో సతీశ్ ధావన్ సెంటర్‌కు తరలించారు. అక్కడ రాకెట్‌లో పేలోడ్‌ను అనుసంధానం చేశారు. అన్నీ అనుకూలిస్తే 13వ తేదీన.. లేదంటే 19వ తేదీలోగా చంద్రయాన్3ని ప్రయోగించనున్నట్లు ఇటీవల ఇస్రో చైర్మెన్ సోమనాథ్ పేర్కొన్న విషయం తెలిసిందే. రాకెట్ పైభాగంలో ఉన్న పేలోడ్‌లో ల్యాండర్, రోవర్ ఉంటాయి. దాంట్లో ఉన్న ప్రొపల్సన్ మాడ్యూల్ వల్ల చంద్రుడికి సుమారు 100 కిలోమీటర్ల దూరం వరకు స్పేస్‌క్రాఫ్ట్ వెళ్తుంది. నిర్దేశిత ప్రదేశంలో ల్యాండర్ సురక్షితంగా దిగుతుందని, ఆ తర్వాత రోవర్ అక్కడ రసాయనక విశ్లేషణ చేపడుతుందని ఇస్రో అధికారులు తెలిపారు.

# రాష్ట్రానికి చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్

(మొదటిపేజీ తరువాయి)

వారికి పెన్షన్ అంశం నా దృష్టిలో ఉంది. సోషల్ మీడియా కూడా పవర్ ఫుల్‌గా మారింది. రాష్ట్రం నెంబర్ 1గా ఉండాలన్నది చంద్రబాబు లక్ష్యం. అందులో మీడియా భాగస్వామ్యం కావాలి. టీడీపీ అధికారంలోకి వచ్చాక జర్నలిస్టులకు వేధింపులు లేకుండా చేసే బాధ్యత తనదన్నారు. న్యాయవాదులు కూడా రక్షణ చట్టం అడుగుతున్నారు. జగన్ లా నేను భయపడను. అన్నింటికీ సమాధానం చెప్తానన్నారు. టీడీపీ హయాంలో 40వేల పరిశ్రమలతో 6లక్షల ఉద్యోగాలు ఇచ్చామని అసెంబ్లీలో గౌతం రెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చాక 20 లక్షల ఉద్యోగాలిస్తాం. గతంలో ఉద్యోగాలకు రాష్ట్రంలో చంద్రబాబు విత్తనం వేశారు. కియా తెచ్చాం తద్వారా 25 వేల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. అగ్రరాజ్యాల్లోనూ సంక్షేమ పథకాలు ఉన్నాయి. ఎకానమీని ముందుకు తీసుకెళ్లాలి. చంద్రబాబే రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్. రెవెన్యూరాబడిలోనూ రాష్ట్రం వెనకబడింది. చంద్రబాబు ఉన్నప్పుడు ఉన్న గ్రోత్ రేట్ ఇప్పుడు లేదు. వ్యవసాయం వెనకబడిందన్నారు. ఇచ్చిన హామీలు తప్పకుండా టీడీపీ నిలబెట్టుకుంది. 20 లక్షల ఉద్యోగాలు సంక్షేమం కాదు..అదొక ఎకానమీ యాక్టివిటీ. కేజీ టు పీజీ కరికులమ్ మార్చేస్తాం. ధరలు పెరగడం వల్ల పెట్టుబడి పెరుగుతోంది. చేపలు, రొయ్యల సాగులో ఇన్ పుట్ సబ్సిడీ తగ్గింది..పెట్టుబడి పెరిగిందన్నారు. గతంలో ఆక్వా రైతులకు విద్యుత్ తక్కువ ధరకే అందించాం. రీసెర్చ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి. ఆక్వా ఏపీకి అవసరం. పక్కరాష్ట్రాల్లో వరి సాగు చేస్తున్నారు.. మనమూ వరినే సాగుచేస్తే కుదరదు. గతంలో ఇచ్చిన సబ్సిడీలు మళ్లీ ఇచ్చే బాధ్యత టీడీపీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. నెల్లూరు, కడప జిల్లాల్లో 10కి 10 సీట్లు వైసీపీకి ఇచ్చారు. నెల్లూరు జిల్లాలో టీడీపీకి మంచి ఆదరణ ఉంది. నిన్న 8 కి.మీ 7 గంటలకు పైగా పట్టింది. మహిళలు పెద్దఎత్తున బయటకు వచ్చి సమస్యలు చెప్పుకుంటున్నారు. రాష్ట్రం ఎటుపోతుందోనన్న ప్రజల్లో ఆందోళన ఉంది. నెల్లూరు, కడప జిల్లాలో మెజారిటీ సీట్లు సాధిస్తాం. గతంలో ఇచ్చిన సంక్షేమ పథకాలు పున:ప్రారంభిస్తామన్నారు. జర్నలిస్టులకు సంక్షేమ నిధి, రిటైర్‌మెంట్ తర్వాత బెనిఫిట్స్, ప్రత్యేక చట్టం గురించి పార్టీ పెద్దలతో మాట్లాడి నేను నిర్ణయం ప్రకటిస్తామని హామ ఇచ్చారు. కొన్ని ఛానల్స్ వైసీసీ ప్రోత్సాహంతో లేనిది ఉన్నట్లు చూపిస్తూ..వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నాయి. తప్పులు చూపిస్తే సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఐదుగురు వేరు వేరు కులస్తులు కూర్చుని మాట్లాడుకునే పరిస్థితి ఉందా.? ఇదంతా ఐ ప్యాక్ తెచ్చిందే. రామ్ గోపాల్ వర్మ కూడా ఇక్కడ కులాల ప్రస్తావన తెస్తున్నారు..అదే తెలంగాణలో మాట్లాడితే తంతారు. పూతలపట్టులో జర్నలిస్టులకు అవకాశం ఇచ్చామన్నారు. జగన్ లా ఊరికో హామీ నేను ఇవ్వను.. రక్షణ చట్టంపై స్టడీ చేస్తాం. టీడీపీ కార్యకర్తలపై, కార్యాలయాలు, బీసీ, దళితులపై దాడులు చేస్తే మాపై కాదు కదా.. అని అందరూ అనుకున్నారు. నన్నూ వ్యక్తిగతంగా దూషించారు. జాఫర్, విజయ్ పాత్రుడు ఫ్యామిలీని బయటకు లాగారు. అది రేపు మీ ఇంటికి కూడా వస్తుందని హెచ్చరించారు. 2012 నుండి నన్ను, బ్రాహ్మణిని ట్రోల్ చేస్తున్నారు. వ్యక్తిగతంగా వెళ్తే భయపడతారనేది వైసీపీ విధానం. మీడియాపై దాడి జరిగితే టీడీపీ అండగా ఉంటుంది. బకాయిలు పెట్టడం వల్ల ఆరోగ్య శ్రీ పనిచేయడం లేదు. మేమొచ్చాక స్ట్రీమ్ లైన్ చేసి, సక్రమంగా అమలు చేస్తామన్నారు. మిగులు విద్యుత్‌లో ఏపీ అగ్రస్థానంలో ఉండాలన్నది చంద్రబాబు ఆలోచన. వైసీపీ వచ్చాక 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. పీపీఏలు జగన్ వచ్చాక రద్దు చేశారు. డిమాండ్ పెరిగేకొద్దీ..అధిక ధరకు కొంటున్నారు. ఆ భారం ప్రజలపై పడుతోందన్నారు. స్మార్ట్ మీటర్ల కొనుగోలులోనూ అవినీతికి పాల్పడుతున్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావాలంటే విద్యుత్ ఛార్జీలు తక్కువ ఉండాలి..గతంలో మేము తక్కువకే అందించాం..కానీ ఇప్పుడు మన రాష్ట్రంలోనే అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారు. లక్ష కోట్లు ఉన్న వ్యక్తికి పేదల బాధలు తెలియవు. ప్రజలతో పాటు జర్నలిస్టులకు కూడా మూడేళ్లలోనే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తాం. విభజన అనంతరం పాలించడానికి రూములు కూడా లేవు. రైతులను ఒప్పించి 32 వేల ఎకరాలు రాజధానికి సేకరించాం..అందులో ఇన్ సైడర్ ట్రేడింగ్ అంటూ నాలుగేళ్లుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

# యుద్ధానికైనా వస్తా

(మొదటిపేజీ తరువాయి)

కౌంటర్ వేశారు. తన దెబ్బకు భయపడే.. నారాయణని నెల్లూరు ఇంచార్జ్‌గా రాత్రికి రాత్రే ప్రకటించారన్నారు. తాను నారా లోకేష్‌తో చర్చకు సిద్ధంగా ఉన్నానని.. ఏ సమయమిచ్చినా, అరగంటలో అక్కడికి వచ్చేస్తానని అనిల్ కుమార్ సవాల్ విసిరారు. నెల్లూరులో సభ కోసం రెండు రోజుల పాటు టీడీపీ నేతలు కసరత్తు చేశారని.. ఒకరోజు పాదయాత్ర విరామం ఇచ్చారని పేర్కొన్నారు. సాధారణంగా టీడీపీ నేతలు ఎన్టీఆర్ విగ్రహం వద్ద సమావేశం పెడతారని.. కానీ ఈసారి ఎన్టీఆర్ విగ్రహం మీదుగా పాదయాత్ర వెళుతున్నా, ఆయనకు మాల కూడా వేయలేదని విమర్శించారు. తాను వెయ్యి కోట్లు సంపాదించానని ఆరోపణలు చేశారని.. తాను రాజకీయాల్లోకి వచ్చినప్పుడు తన తండ్రి ఇచ్చిన ఆస్తి కంటే ఒక రూపాయి ఎక్కువ సంపాదించలేదని స్పష్టత నిచ్చారు. తాను వెంకటేశ్వర స్వామి వద్ద ప్రమాణ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని.. దమ్ముంటే తన సవాల్ స్వీకరించాలని ఛాలెంజ్ చేశారు. సిటీలో తనకు 80ఎకరాలు ఉన్నాయని లోకేష్ ఆరోపించారని, తనకు అక్కడ కేవలం 13 ఎకరాలు మాత్రమే ఉన్నాయని అనిల్ కుమార్ క్లారిటీ ఇచ్చారు. అందులో కూడా కొంత భాగం అమ్మేశానని, తిరుగాళ్ళమ్మ గుడి వద్ద మూడెకాలు అమ్మానని తెలిపారు. వైసీపీ కార్పొరేటర్లు లేఔట్లు వేస్తే.. దాంతో తనకేంటి సంబంధమని ప్రశ్నించారు. వైద్యుడుగా ఉన్న తన సోదరుడు అశ్విన్ వ్యాపారం చేసి సంపాదిస్తే.. తనకు అంటగట్టడం ఎంతవరకు సబబు అని నిలదీశఆరు. తనకు దానంలో ఐదు ఎకరాల స్థలం ఎక్కడుందో చూపించాలని డిమాండ్ చేశారు. చెన్నైలో తాను బాడుగ ఇంట్లో ఉన్నానని, చదువు కోసం అక్కడ ఉండాల్సి వచ్చిందని చెప్పారు. టీడీపీ ఆరోపించినట్టు తనకు రూ.50 కోట్ల ఇల్లు ఎక్కడుందో చూపించాలని, చూపిస్తే అక్కడైనా చేరుతానని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. టీడీపీ సభల్లో జిల్లా పార్టీ అధ్యక్షుడు అజీజ్ ఎందుకు కనపడలేదని అడిగారు. రూరల్లో అక్రమాలన్నీ 'స్వాతిముత్యం' కమలహాసన్ చేస్తున్నారని అజీజ్ చెప్పారని.. ఇప్పుడు ఆయన చెప్పినవన్నీ అబద్ధాలా? అని అనిల్ కుమార్ ప్రశ్నించారు. ఈ స్వాతిముత్యం పార్టీలో ఉన్నారో లేదో ఇప్పుడే చెప్పాలని డిమాండ్ చేశారు. కోటంరెడ్డి శ్రీధర్రెడ్డికి సీఎం జగన్ రెండుసార్లు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం.. గొంతు కోయడమా? అని మండిపడ్డారు. ఓడి పోతానని తెలిసి రూరల్లో పోటీ చేసిన అబ్దుల్ అజీజ్ను పట్టించుకోకపోవడం గొంతు కోయడమా? అని నిలదీశఆరు. కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను ఊడగొట్టాలని నారాయణ తనకు రూ.50 లక్షలు పంపించారని, అయితే తాను వాటిని వెనక్కి పంపించానని చెప్పుకొచ్చారు.

# పిచ్చి పిచ్చి పోస్టులు పెడితే కఠిన చర్యలు

విజయవాడ, జూలై 5 (మనం న్యూస్): మహిళలపై పిచ్చి పిచ్చి పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ హెచ్చరించారు. విజయవాడలో జరిగిన సెమినార్‌లో ఆమె మాట్లాడారు. సోషల్ మీడియాలో మహిళలపై జరుగుతున్న దాడిలో సీఎం కుటుంబ సభ్యులు, మహిళా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు అన్న తేడా లేకుండా పోతుంది. మహిళలు అడుగు పెట్టాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. సోషల్ మీడియాలో జరుగుతున్న దాడిపై వేలెత్తి చూపాల్సిన బాధ్యత ఉంది. మహిళల పట్ల ఇలాగే సోషల్ మీడియాలో వ్యవహరిస్తామని అంటే రోడ్డుపై తన్నులు తినే రోజులు వస్తాయి. మహిళలు కూడా సోషల్ మీడియాలో సంయమనం పాటించాలి. అవసరం అయితే చట్టాలు, శిక్షలు మార్చాలి. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న వారిని వదిలి పెట్టం. మహిళలను మళ్లీ ఇళ్లకు పరిమితం చేయాలని చూస్తున్నారు. రాజకీయ పార్టీలను సెమినార్‌కు ఆహ్వానించలేదు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా సెమినార్ నిర్వహిస్తున్నాం. అయినా ఎవరి గొంతు నొక్కటం లేదు. రాజకీయ పార్టీల ప్రకటనలతో, విమర్శలతో సంబంధం లేకుండా మాట్లాడితే అందరికీ స్వాగతం పలుకుతాం. శుక్రవారం గౌరవ దినంగా పాటించాలని కోరుతున్నాం అని వాసిరెడ్డి పద్మ తెలిపారు. ఇదిలావుంటే మహిళలపై జరుగుతున్న దాడిపై ఏపీ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించినసెమినార్‌కు టీడీపీ, జనసేన మహిళా నేతలు పాల్గొనేందుకు వచ్చారు. కానీ వారిని పోలీసులు లోనికి అనుమతించలేదు. దీంతో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. సెమినార్‌కు పిలిచి అవమానించడం మహిళా కమిషన్‌కు తగదంటూ టీడీపీ మహిళా నేత వంగలపూడి అనిత మండిపడ్డారు. మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా మహిళలందరి సమస్యలు తెలుసుకోలేరా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కొంత మంది టీడీపీ, జనసేన మహిళా నేతలను లోపలికి వచ్చేందుకు మహిళా చైర్‌పర్సన్ వాసిరెడ్డి అనుమతి ఇచ్చారు. వాసిరెడ్డి పద్మకు తెలుగుదేశం, జనసేన మహిళా నేతలు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వాగ్వాదం చోటుచేసుకోవడంతో సెమినార్‌ను రాజకీయం చేయొద్దంటూ మహిళా నేతల్ని వాసిరెడ్డి పద్మ కోరారు. రాజకీయం చేయటం కోసం తాము రాలేదని అనిత వివరణ ఇచ్చారు. సమస్యలు చెప్పుకోవటానికి మహిళలకు ఆహ్వానం లేకపోయినా వచ్చామన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు అడ్డుకట్ట పడాలన్నదే తమ ఉద్దేశమని అనిత చెప్పుకొచ్చారు. రాజకీయ నేతల కోసం వేరొక సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. శుక్రవారం మహిళా గౌరవ దినోత్సవం నిర్వహిస్తామని వాసిరెడ్డి పద్మ ప్రకటించారు.

# 4 రాష్ట్రాల్లో ప్రధాని పర్యటన..

(మొదటిపేజీ తరువాయి)

నాలుగు లేనింగ్లు, 53 కిలోమీటర్ల బిలాస్పూర్-పాత్రపాలి నాలగు లేనింగ్లతో సహ దాదాపు రూ.6,400 కోట్ల విలువైన ఐదు జాతీయ రహదారుల ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. ఎన్హెచ్-130 సెక్షన్లో ఎన్సీఆర్ని నాలుగు లేనింగ్లు, ఛత్తీస్గఢ్ విభాగానికి మూడు జాతీయ రహదారి ప్రాజెక్టులు, ఆరు లేన్ల గ్రీన్ఫీల్ రాయ్పూర్-విశాఖపట్నం కారిడార్ ఉన్నాయి.

103 కి.మీ పొడవైన రాయ్పూర్-ఖారియార్ రోడ్డు రైలు మార్గాన్ని, కెయోటి-అంతఘుర్ను కలుపుతూ 17 కి.మీ కొత్త రైలు మార్గాన్ని, రూ.750 కోట్లతో పూర్తి చేసిన ప్రాజెక్టును ఆయన జాతికి అంకితం చేయనున్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కోర్బాలో ఏడాదికి 60,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో బాట్లింగ్ ప్లాంటును రూ.130 కోట్లకు పైగా ఖర్చు చేసి నిర్మించారు. ఆయుష్మాన్ భారత్ కింద లబ్ధిదారులకు 75 లక్షల కార్డుల పంపిణీని కూడా ప్రధాని ప్రారంభిస్తారని పీఎంవో తెలిపింది.

జులై 7న మధ్యాహ్నం 2:30 గంటలకు మోదీ ఉత్తరప్రదేశ్లోని గోరఖ్పూర్ చేరుకుంటారని, గీతా ప్రెస్ శతాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొంది. గోరఖ్పూర్ నుంచి రెండు వందేభారత్ రైళ్లను కూడా ఆయన జెండా ఊపి ప్రారంభించనున్నారు. గీత పత్రికా కార్యక్రమంలో చిత్రమయ శివ పురాణ గ్రంథాన్ని విడుదల చేస్తారని, అక్కడి లీలా చిత్ర ఆలయాన్ని కూడా సందర్శిస్తారని ప్రకటనలో పేర్కొన్నారు. గోరఖ్పూర్ రైల్వే స్టేషన్ నుండి గోరఖ్పూర్-లక్నో, జోధ్పూర్-అహ్మదాబాద్ మార్గాల్లో రెండు వందే భారత్ రైళ్లను కూడా మోదీ జెండా ఊపి ప్రారంభించనున్నారు. గోరఖ్పూర్లో గోరఖ్పూర్ రైల్వే స్టేషన్ రీడెవలప్మెంట్ ప్రాజెక్టుకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ప్రపంచ స్థాయి ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించేందుకు సుమారు రూ.498 కోట్లతో స్టేషన్ను పునరాభివృద్ధి చేయనున్నట్లు ప్రకటనలో తెలిపారు.

ప్రధాని సాయంత్రం 5 గంటలకు వారణాసికి చేరుకుంటారు, అక్కడ ఒక బహిరంగ కార్యక్రమంలో పాల్గొని, శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు, అనేక అభివృద్ధి కార్యక్రమాలను జాతికి అంకితం చేస్తారు.12,100 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు మోడీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారని పీఎంవో తెలిపింది. రూ.6,760 కోట్ల వ్యయంతో నిర్మించిన డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్లోని పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జంక్షన్-సోన్ నగర్ రైలు మార్గాన్ని ఆయన అంకితమివ్వనున్నారు.

రూ.990 కోట్ల వ్యయంతో విద్యుదీకరణ లేదా డబ్లింగ్ పూర్తయిన మూడు రైల్వే లైన్లను, ఎన్హెచ్-56లోని వారణాసి-జౌన్పూర్ సెక్షన్ను నాలుగు లేన్ల విస్తరణను మరింత ఖర్చుతో పూర్తి చేసిన మూడు రైలు మార్గాలను కూడా ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు. ఇందులో వారణాసి-లక్నో మధ్య ప్రయాణాన్ని సులభతరం చేసేందుకు రూ.2,750 కోట్లు కేటాయించారు.

వారణాసిలో 18 పీడబ్ల్యూడీ రోడ్ల నిర్మాణం, పునరుద్ధరణ, బీహెచ్యూ క్యాంపస్లో నిర్మించిన ఇంటర్నేషనల్ గరల్స్ హాస్టల్ భవనం, సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సీపెట్), కర్సారా గ్రామంలో వృత్తి శిక్షణ కేంద్రం, సింధౌరా పోలీస్ స్టేషన్లోని నివాస భవనం, పింద్రా వద్ద అగ్నిమాపక కేంద్రం, ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్, టార్సాడలో ఆర్థిక నేరాల పరిశోధన సంస్థ భవనాన్ని వారణాసిలో ఆయన ప్రారంభించనున్నారు.

### జులై 8న వరంగల్‌కు ప్రధాని

జులై 8న ఉదయం 10:45 గంటల ప్రాంతంలో తెలంగాణలోని వరంగల్కు చేరుకుని వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసే బహిరంగ కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటారు. తెలంగాణలో దాదాపు రూ. 6,100 కోట్ల విలువైన పలు ముఖ్యమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేస్తారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. 5,550 కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులు, ఎన్హెచ్-563లోని 68 కిలోమీటర్ల కరీంనగర్-వరంగల్ సెక్షన్ను ఇప్పటికే ఉన్న రెండు లేన్ల నుండి నాలుగు లేన్లుగా అప్గ్రేడ్ చేసే పనులు ఇందులో ఉన్నాయి. కాజీపేటలో రైల్వే తయారీ యూనిట్కు కూడా ప్రధాని శంకుస్థాపన చేస్తారు.ప్రకటన ప్రకారం, మోడీ అదే రోజు సాయంత్రం 4:15 గంటలకు రాజస్థాన్లోని బికనీర్ చేరుకుంటారు. 24,300 కోట్ల రూపాయలకు పైగా విలువైన అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, జాతికి అంకితం చేస్తారు.

# ముందస్తుకు రెడీ..?

(మొదటిపేజీ తరువాయి)

పలు అంశాలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కోరినట్లుగా తెలుస్తోంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇటీవల విదేశీ పర్యటనకు వెళ్లారు. ఆ పర్యటనలో అద్భుతమైన స్పందన వచ్చిందని అభినందనలు తెలిపినట్లుగా తెలుస్తోంది. సీఎం జగన్ వెంట ఎంపీలు విజయసాయి రెడ్డి, మిధున్ రెడ్డి, సీఎస్ జవహర్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి.. చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ చిదానందరెడ్డి... ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ ఎస్ రావత్‌లు ఉన్నారు. ఆర్థిక శాఖ ఉన్నతాధికారి కూడా సీఎం జగన్ వెంట ఢిల్లీ రావడంతో రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అదనపు అప్పుల పరిమితి పెంపు వంటి అంశాలపై చర్చలు జరిపినట్లుగా భావిస్తున్నారు. సీఎం జగన్ ఢిల్లీ పర్యటనలో రాజకీయాలపైనా చర్చించారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటీవల ఓ ఉత్తరాది హిందీ చానల్‌లో వచ్చిన సర్వేల ఫలితాలతో.. ఇప్పటికిప్పుడు ఎన్నికలకు వెళ్తే వైఎస్ఆర్‌సీపీకి మంచి అవకాశం ఉంటుందన్న అంచనాలతో.. ఐదు రాష్ట్రాల ఎన్నికలతో పాటు ఆరో రాష్ట్రంగా ఏపీ అసెంబ్లీకి కూడా ఎన్నికలు నిర్వహించేలా సహకరించాలని ఆయన బీజేపీ అగ్రనేతలను కోరినట్లుగా చెబుతున్నారు. వారి వైపు నుంచి సానుకూల స్పందన వస్తే.. తదుపరి క్యాబినెట్ భేటీలో ముందస్తు ఎన్నికలపై సీఎం జగన్ సంకేతాలు ఇవ్వవొచ్చని అనుకుంటున్నారు. ఎన్నికల సన్నాహాలను ఇప్పటికే వైఎస్ఆర్‌సీపీ దాదాపుగా పూర్తి చేసింది. అభ్యర్థుల కసరత్తు కూడా పూర్తయిందని ఆ పార్టీ వరగాలు చెబుతున్నాయి. వైసీపీ క్యాడర్ మొత్తం చాలా కాలంగా ఇంటింటికి తిరుగుతున్నారు. సీఎం జగన్.. ప్రతి జిల్లాలోనూ సభలు పెడుతున్నారు. వారానికి రెండు, మూడు సభల్లో పాల్గొంటున్నారు. జగనన్న సురక్షా కార్యక్రమం ద్వారా కొత్తగా పథకాలు అందని వారందరికి పథకాలు మంజూరు చేయబోతున్నారు. ఇప్పటికే ప్రజా సమస్యల పరిష్కారనికి అనేక ప్రయత్నాలు చేశారు. పార్లమెంట్ ఎన్నికలతో పాటు వెళ్తే తమ సంక్షేమ పథకాలు ఓటింగ్ ఎజెండా కాకుండా పోతాయన్న ఆందోళనతో.. ప్రత్యేకంగా అసెంబ్లీకి మాత్రమే ఎన్నికలు జరగాలని కోరుకుంటున్న ట్లుగా భావిస్తున్నారు.

## బీమా కోసం రోడ్డెక్కితే కేసులా

అమరావతి, జూలై 5 (మనం న్యూస్): బీమా పరిహారం అడిగిన అన్నదాతలపై కేసులు సిగ్గుచేటని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విమర్శలు గుప్పించారు. నష్టపోయిన పంటకు పరిహారం అడిగిన అన్నదాతలపై అనంతపురం జిల్లాలో కేసులు పెట్టడం జగన్ ప్రభుత్వ అహంకారానికి నిదర్శనమన్నారు, బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. రైతు వ్యతిరేకపోకడలకు నిదర్శనమన్నారు. బీమా కోసం రోడ్డెక్కారని ఉరవకొండలో రైతులపై కేసులు పెట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు. వైసీపీ పాలనలో నాలుగేళ్లుగా సాగు సబ్సిడీలు లేవని.. గిట్టుబాటు ధరలు లేవన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు లేవని.. ఉన్నది కేవలం ప్రశ్నించిన రైతన్నలపై కేసులు మాత్రమే అని వ్యాఖ్యలు చేశారు. రైతుకు కష్టం వచ్చిన ప్రతిసారీ తెలుగుదేశం ప్రభుత్వం బాసటగా నిలిచిందన్నారు. విపత్తులు, కరువు సమయాల్లో రైతును ఆదుకునేందుకు ఇన్సూరెన్సు, ఇన్ పుట్ సబ్సిడీ వంటి పాలసీలు తెచ్చి అండగా నిలబడ్డామని తెలిపారు. ముగిసిన వ్యవసాయ సంవత్సరంలో పంటలకు ఎంత బీమా కట్టారో... ఎంత నష్టం జరిగిందో... ఎంత మంది రైతులకు ఎంత పరిహారం చెల్లించారో... వివరాలు చెప్పగలరా అని ప్రశ్నించారు. పంటలకు ఇన్సూరెన్స్‌పై నాడు సాక్షాత్తూ అసెంబ్లీలో పచ్చి అబద్దాలు చెప్పి.. రైతులను వంచించి దొరికిపోయిన మీరు.. నేడు రైతులపైనే కేసులు పెట్టి అరాచకానికి అడ్రస్‌గా మారారని విమర్శించారు. కేసులు పెట్టినందుకు అన్నదాతలకు క్షమాపణ చెప్పి... బీమా సమస్యను పరిష్కరించాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

## 8న కల్యాణదుర్గంలో సీఎం పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

రైతు దినోత్సవంలో సీఎం వైయస్ జగన్ పాల్గొంటారని చెప్పారు. దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి రోజున ప్రభుత్వం ప్రతియేటా రైతు దినోత్సవం నిర్వహిస్తోందని గుర్తుచేశారు. కల్యాణదుర్గం సభలో ఇన్పుట్ సబ్సిడీని ముఖ్యమంత్రి విడుదల చేస్తారని చెప్పారు. సీఎం వైయస్ జగన్ రైతు పక్షపాతి అని, రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం వైయస్ జగన్‌కే సొంతమన్నారు. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశారని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నారని, ఆర్బీకేల ద్వారా విత్తనం నుంచి విక్రయం వరకు రైతులకు అన్ని విధాలుగా తోడుగా వైయస్ జగన్ ప్రభుత్వం నిలుస్తోందని చెప్పారు.

## చరిత్రలో తొలిసారి..

తిరుపతి, జూలై 5 (మనం న్యూస్): ఏపీ చరిత్రలోనే తొలిసారి క్రీడా సంబరాలు జరపాలని సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారని రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి ఆర్.కే రోజా పేర్కొన్నారు. తిరుపతిలో ఆమె మాట్లాడుతూ.. 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నాం. ఆటల వల్ల ఆరోగ్యం, శారీరక దృఢత్వం వస్తుంది. అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆడుదాం ఆంధ్ర పోటీలు ప్రారంభించనున్నాం. 15,004 గ్రామ, సచివాలయం పరిధిలో , మండల, జిల్లా,రాష్ట్ర వ్యాప్తంగా పోటీలు నిర్వహణ. మొత్తం 2లక్షల94 వేల మ్యాచ్ లు నిర్వహిస్తాం. ఐదు కేటగిరిలో ఈ పోటీలు నిర్వహించనున్నారు. వాటిలో క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోకో ఉన్నాయి. కాగా ప్రైజ్ల కోసం రూ.12 కోట్లు ఖర్చు చేయనున్నాం. రూ. 42 కోట్లతో క్రీడా సామగ్రి కిట్లు అందించనున్నాం. మొత్తంగా ఈ కార్యక్రమానికి రూ. 58.94 కోట్లు ఖర్చు చేస్తున్నాం. 46 రోజులు పాటు ఒక పండగ వాతావరణంలో నిర్వహించనున్నాం. 17 ఏళ్లు పైబడిన వారు అందరూ పాల్గొనవచ్చు. యువతలో టాలెంట్ గుర్తించేందుకు ఇది మంచి అవకాశం'' అని మంత్రి రోజా పేర్కొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమంలో బియ్యపు పవిత్ర రెడ్డి

తొట్టంబేడు, జూలై 5, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం తొట్టంబేడు మండలంలోని తొట్టంబేడు 1,2 సచివాలయాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తొట్టంబేడు మండల ఇంచార్జ్ పవిత్ర రెడ్డి బియ్యపు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ఈ సురక్ష అనే కార్యక్రమం ద్వారా ప్రతి పేదవారు ఎటువంటి సమస్య ఉన్న ఏ అధికారుల చుట్టూ తిరగకుండా అధికారులు నేరుగా మీ దగ్గరకు వచ్చి ఎటువంటి సర్టిఫికెట్ అయినా ఒక రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా ఇవ్వాలని జగనన్న ఆదేశించారు.ఇది ఎంతో గొప్ప కార్యక్రమమని ఇంతవరకు ఏ రాష్ట్రంలో ఇలాంటి కార్యక్రమం ఏ ముఖ్యమంత్రి చేపట్టలేదని అన్నారు. ఒకప్పుడు ఏ ఒక సర్టిఫికెట్ తీసుకోవాలన్న ఎమ్మార్వో ఆఫీస్లు చుట్టూ ఎంపీడీవో ఆఫీస్ చుట్టూ ప్రజలు తిరిగే పరిస్థితి ఉనిండి.కానీ ఇప్పుడు అలా కాకుండా మన జగనన్న అధికారులు ఇంటి వద్దకు పంపి మీయొక్క సర్టిఫికెట్లు మీరు అప్లై చేసిన రెండు రోజులకు అంతా ఇవ్వవలసిందిగా ఆదేశించారు. 2019 ఎలక్షన్ అప్పుడు మన గ్రామంలోకి వచేటపుడు ఓ మట్టి రోడ్డు ఉండేది,అప్పుడు ప్రజలు మమ్మల్ని ఒకటి అడిగారు అమ్మ మాకు రోడ్డు వేయండి, ఏ ప్రభుత్వం మమల్ని పట్టించుకోలేదు అని అడిగారు,ఆరోజు మేము ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు ఒక కోటి





20 లక్షల వ్యయంతో నూతన తారు రోడ్డు వేయడం జరిగింది. అదేవిధంగా మినరల్ వాటర్ ప్లాంట్, గ్రామంలో సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు ప్రతి ఒక్కటి చేసామని అన్నారు. మీకు ఇంకా ఏ సహాయం కావాలన్నా దగ్గరుండి చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఇన్ని సంవత్సరాలుగా కనిపించని నాయకులు ఎలక్షన్ సంవత్సరం ఉంది అనగా ఖర్జూర పండ్లు అమ్ముకునే వాళ్ళ లాగా హైదరాబాద్ నుంచి దిగేశారని సంవత్సరాలగా కనిపించిన ప్రజలు ఎలక్షన్ కి సంవత్సరం ఉంది అనగా ప్రజల పైన కపట ప్రేమ చూపిస్తున్నారు. మా నాన్న బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యే అయినప్పటి నుంచి మన శ్రీకాళహస్తిలోనే ప్రజలందరికి అందుబాటులో ఒక కార్యాలయం పెట్టుకొని ఉంటున్నారు.మీకు ఏ సమస్య వచ్చినా మేము ఎల్లప్పుడూ ఎమ్మెల్యే కార్యాలయంలో అందుబాటులో ఉంటాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిరత్నం, వైస్ ఎంపిపి కన్నలి.మలికమ్మ,సర్పంచ్ సుబ్బయ్య, చంద్రయ్య నాయుడు, భాస్కర్, వెంకీ, గంగాధర్, రవి, కొన్నలి రమేష్,కన్నలి భాస్కర్ రెడ్డి రాజేష్, .దర్మయ్య, రవీంద్ర నాయుడు, మాబాష, షబీర్, షరీఫ్, సర్పంచులు జగదీశ్వర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం నాయుడు, నాగేంద్ర, సుబ్రహ్మణ్యం, మని, సుబ్రహ్మణ్యం,కృష్ణ మూర్తి, శ్రీరాములు రెడ్డి యాదవ్ ,మోహన్, నాగరాజు, శ్రీను, రత్నసేఖర్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులకు అభినందనలు

- నగర పాలక ఆధ్వర్యంలో కార్మికులకు విందు



చిత్తూరు,జూలై 5, మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్తూరు పర్యటన విజయ వంతమయిన సందర్భంగా నగరపాలక కార్మికులకు బుధ వారం మధ్యాహ్నం నగరపాలక సంస్థ కమిషనర్ డా. జె అరుణ ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై అందరికీ అభినందనలు తెలిపారు. అధికారులు, కార్మికులు వారం రోజులుగా క్షేత్రస్థాయిలో ఉంటూ పనులు చేశారని ప్రశంసించారు. నగర మేయర్ ఎస్ అముద మాట్లాడుతూ... నగరపాలక సంస్థ చేపట్టిన ఏర్పాట్లపై మంత్రులు, ముఖ్యమంత్రి గారు ఎంతో సంతోషించారని, ఈ ప్రశంసలు నగరపాలక అధికారులు, కార్మికులకు దక్కుతుందన్నారు. నగర కమిషనర్ డా. జె అరుణ మాట్లాడుతూ... చిత్తూరు నగరంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా.. నగరపాలక ప్రజారోగ్య, ఇంజనీరింగ్ కార్మికులు, సిబ్బంది, అధికారులు ఎంతో కష్టపడ్డారని, చెప్పిన పనులన్నీ విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. అందరి శ్రమ ఫలితంగా చిత్తూరు నగరపాలక సంస్థకు మంచి పేరు వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అహర్నిశలు శ్రమించిన కార్మికుల కష్టాన్ని గుర్తించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు ఆర్ చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకట ప్రసాద్, ఎసీపీ రామకృష్ణుడు, సీఎంఎం గోపి, మేనేజర్ ఉమా మహేశ్వర్ రెడ్డి, ఆర్వో వర్మ, డీఈ రమణ, శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, లోకనాథం, నరసింహ, ఏఈలు, టీపీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలుగా దగ్గుబాటి పరందేశ్వరి నియామకం పట్ల హర్షం

- బిజెపి నాయకులు



చంద్రగిరి, జూలై 5, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలుగా దగ్గుబాటి పురంధేశ్వరి నియామకం పట్ల చంద్రగిరి నియోజకవర్గ బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.బిజెపి సీనియర్ నాయకులు సక్కూరు మునిగిరెడ్డి, రామ్మూర్తి, అధ్యక్షులు సంగీతం దొరస్వామి, ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్ నాయుడు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలుగా దగ్గుపాటి పురంధేశ్వరి నియమించారు. ఈ నేపథ్యంలో చంద్రగిరి శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ 1980సంనుంచి 14 మందికి పురుషులకు ఈసారి 15వ రాష్ట్ర అధ్యక్ష పదవి మొట్టమొదటిసారిగా మహిళకి ఇవ్వడం హర్షణీయమన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని, అందులో ఎన్టీఆర్ కుటుం బం లోని నుంచి వచ్చిన పురందేశ్వరి కావడం రాష్ట్రంలో భారతీ య జనతా పార్టీ పుంజుకుంటుందని నాయకులు అభిప్రా యపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ రెడ్డి, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఎస్వీ వేద పరిరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం



తిరుమల,జూలై 5, మనం న్యూస్: బెంగళూరుకు చెందిన ఎన్.టి.రంగరాజన్ అనే భక్తుడు ఎస్వీ వేద పరిరక్షణ ట్రస్టుకు బుధవారం రూ.10,00,108/- విరాళంగా ఇచ్చారు. తిరుమలలోని దాతల విభాగం కార్యాలయంలో సూపరింటెండెంట్ ఈశ్వరయ్యకు ఈ మేరకు విరాళం చెక్కును అందించారు. జాతీయ సంస్కృత వర్సిటీ ఆచార్యులు చక్రవర్తి రాఘవన్ పాల్గొన్నారు.

# యల్లమందలో వైద్య శిబిరం విజయవంతం





తిరుపతి, జూలై 5, మనం న్యూస్: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా యర్రావారి పాలెంమండలం, యల్లమంద గ్రామం నందు ప్రత్యేకించి మహిళల కోసం 145వ పింక్ బస్ క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిభిరాన్ని బుధవారం క్యాంపును నిర్వహించినట్లుస్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డావ రామ్ తెలియజేశారు.ఈ పింక్బస్ ద్వారా మహిళల ఆరోగ్యం ప్రధానాంశంగా భావించి మహిళలకు ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణకైమహిళా వైద్య సిబ్బందిచే నిర్వహిస్తున్న క్యాంప్ను చంద్రగిరి ఎం.ఎల్.ఏ.డావ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అభ్యర్థన మేరకు యల్లమంద గ్రామం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కోసం క్యాంపు నిర్వహణకు అంగీకరించి,క్యాంపును ఏర్పాటు చేసినందుకు స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి సధా బార్గవికి పింక్ బస్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రతి మహిళ ఆరోగ్యంగా వుండాలని క్యాన్సర్ వ్యాధిని మొదట దశలో గుర్తించడం ద్వారా నివారణ సాధ్యమని స్విమ్స్లో అన్ని రకాల క్యాన్సర్లకు మెడికల్, సర్జికల్, రెడియేషన్, ఆంకాలజీ విభాగాలతో రాష్ట్రంలోనే గుర్తింపు పొందిన హాస్పిటల్గా అందరికి వైద్య సౌకర్యాలు అందిస్తున్నదని తెలియజేశారు.ఈ పింక్ బస్ నందు మొబైల్ మామోగ్రఫీ, గర్భాశయ ముఖద్వార పరీక్షలు, పాప్స్మియర్, నోటి పరీక్షలు,అల్ట్రాసౌండ్, అత్యాధునిక వ్యాధి నిర్ధారిత పరికరముల ద్వారా బ్రెస్ట్, ఓరల్ క్యావిటీ, గర్భాశయ పరీక్షలు నిర్వహిం చారు.ఈ క్యాంపు నందు 84 మంది మహిళలకు పింక్ బస్ ద్వారా క్యాన్స ర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యర్రావారిపాలెం జడ్.పి.టి.సి. కరుణాకర్ రెడ్డి సహాయ సహకారాలతో ఈ శిభిరంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యల్ల మంద గ్రామ సర్పంచ్ రాణి, ఎం.పి.టి.సి సరస్వతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డావ నిరంజన్ రెడ్డి, డావ శివకుమార్, యం.పి.డి.ఓ. అమర్నాద్, పంచాయితీసెక్రటరి గిరి, గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, స్విమ్స్ వైద్యులు డామధుబాబు డెంటిస్ట్రీ విభాగాధిపతి డావ సౌమ్య, ఇతర స్విమ్స్ వైద్యులు, ఎ.డి.పిఆర్ వి.రాజశేఖర్, స్విమ్స్ వైద్య సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, పి.ఆర్.ఓ.కార్యాలయ సిబ్బంది, ఎం.ఎస్. డబ్ల్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మణిపూర్‌లో మృతి చెందిన క్రైస్తవులకు సంతాపం

- శాంతి కొవ్వొత్తుల ర్యాలీ
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి
- తిరుపతి యునైటెడ్ క్రిస్టియన్ చర్చెస్




తిరుపతి, జూలై 5, మనం న్యూస్ : మణిపూర్ రాష్ట్రంలో మరణించిన క్రైస్తవుల ఆత్మ శాంతి కోసం తిరుపతి నగరంలో శాంతి కొవ్వొత్తుల ర్యాలీని పాస్టర్ అరుల్ అరసు మరియు ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధ వారం సాయంత్రం ఐదు గంటలకు తిరుపతి ఈస్ట్ మిషన్ కాంపౌండ్ చర్చి నుంచి తిరుపతి యునైటెడ్ క్రిస్టియన్ చర్చెస్ ఆధ్వర్యంలో పాస్టర్ అరుల్ అరసు మరియు ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ఆధ్వర్యంలో మణిపూర్ రాష్ట్రంలో మృతి చెందిన క్రైస్తవ కుటుంబాలకి సంఘీభావం తెలుపుతూ శాంతి ర్యాలీ నిర్వహిం చారు. ఈ ర్యాలీ భవాని నగర్ మున్సిపల్ ఆఫీస్ మీదుగా ప్రదర్శనగా వచ్చి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతూ క్రోవతుల్ని వెలిగించి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఈ మారన హోమంలో వందలాది గిరిజన క్రైస్తవులు మరణించారని వారికి ఎక్స్ గ్రేషియా మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వము మరియు కేంద్ర ప్రభుత్వము ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వాలు చొరవ చూపి అక్కడ శాంతి భద్రతలు కల్పించాలని అనేక వందల మంది అడవులకు వెళ్లి నివసిస్తున్నారు ,అలాగే వారికి పునరావాసం కల్పించాలని వారి ఇల్లు కూడా కాల్చి వేశారని వారి వద్ద ఎటువంటి సర్టిఫికెట్లు గానీ, డబ్బులు గానీ, వస్త్రములు గాని, లేవని వెంటనే వారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఆంధ్ర రాష్ట్రం నలుమూలల నుంచి క్రైస్తవ నాయకులు పాస్టర్లు మణిపూర్‌కి బయలుదేరి ఉన్నారని వారి ద్వారా అక్కడ బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు మరియు భోజనములు వంట పాత్రలు అందించనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆరులు అరసు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రానికి బాధితుల పునరావాస నిమిత్తమై వారి కుమారుడు జోయల్ మరియు నలుగురు పాస్టర్లు ఎల్లుండి అనగా ఏడవ తేదీ బయలుదేరినన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లైన పాల్ రాజ్, షేగ్గయి, పాస్టర్ నవీన్ లాజరస్, రుద్రపాల్ లక్ష్మీపతి పీటర్ మోసెస్ తిమోతి దిలీప్ కుమార్ పలు క్రైస్తవ నాయకులు సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# గడప గడపలో భూమన కరుణాకర రెడ్డికి అపూర్వ స్వాగతం

- ఎల్ ఎస్‌నగర్‌లో ప్రజల నుంచి అనూహ్య స్పందన
- మళ్లీ జగనన్నకే ఓట్లు వేస్తామని ప్రకటన

తిరుపతిటౌన్,జూలై 5, మనం న్యూస్: తిరుపతి 22వ డివిజన్ లక్ష్మీ శ్రీనివాస నగర్‌లో బుధవారం ఉదయం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూమన కరుణాకర రెడ్డి ఇంటింటికీ పర్యటిస్తూ జగనన్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. జగనన్న ప్రభుత్వ పనితీరుపట్ల ప్రజలు తమ సంపూర్ణ మద్దత్తు ప్రకటిస్తూ, మళ్ళీ జగనన్నకు ఓట్లు వేసి అధికారంలోకి తీసుకొస్తామని ముక్తకంఠంతో చెప్పారు. ఈ నేపథ్యంలో మీడియా ప్రతినిధులతో భూమన మాట్లాడారు. ఎల్‌ఎస్ నగర్‌లో జరిగినగడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. టీటీడీ ఉద్యోగులతో పాటు ఇతరులు కూడా నివసిస్తున్న ఈ ప్రాంతంలో చిన్న చిన్న సంస్యలు ఉన్నట్టు స్థానికులు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. దీంతో అన్ని పనులను త్వరగా ప్రారంభించి, పూర్తి చేయాల్సిందిగా ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. జగనన్నకు తామంతా పరిపూర్ణమైన మద్దతు తెలియజేస్తామని ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్నారని తెలిపారు. గతంలో చంద్రబాబుకు పనిచేసిన వారంతా కూడా ఈసారి జగనన్నకే ఓట్లు వేస్తామని అంటున్నారని భూమన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మేయర్ శిరీష పాల్గొన్నారు.



## అదుపు తప్పితే అంతే గతి



కుప్పం, జూలై 5, మనం న్యూస్ : కుప్పం మండలం సంబంధించి కుప్పం వానీయాం బాడీ ఆర్టీసీ బస్ లో విద్యార్థులు ఫుట్ బాత్ పై ప్రయాణం అదుపు తప్పితే అంతే సంగతి అనిసోషియల్ మీడియాలో వైరల్‌గా మారింది సంబంధించిన అధికారులు సమస్యను ఎలా పరిష్కరిస్తారువేసి చూడాలి.

## శ్రీ మూలస్తాన ఎల్లమ్మ హుండీ ఆదాయం రూ.8,99,085 లు



చంద్రగిరి, జూలై 5, మనం న్యూస్ : సత్య ప్రమాణాలకు కొలువైన చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ 29-03-2023వ తేదీ నుండి 05-07-2023వ తేదీ వరకు (99 రోజులు భక్తులు హుండీ ద్వారా సమర్పించిన కానుకలు లెక్కించగా వచ్చిన ఆదాయం రూ 8,99,085/లు అని ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. బుధవారం శ్రీ మూలస్థానం ఎల్లమ్మ ఆలయ కార్య నిర్వాహణాధికారి పుట్టా రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా దేవాదాయ సహాయక కమిషనర్ కస్తూరి పర్యవేక్షణలో చంద్రగిరి సప్తగిరి గ్రామీణ బ్యాంకు సిబ్బంది. రెవెన్యూ శాఖ సిబ్బంది, ఆలయ సిబ్బంది. చంద్రగిరి పోలీసులు సిబ్బంది సహకారంతో శ్రీ మూలస్థాన ఎల్లమ్మ హుండీ లెక్కించారు. అమ్మవారికి కానుకలుగా వచ్చిన బంగారం 41.850 గ్రాములు, వెండి 455.700 గ్రాములు హుండీ ఆదాయం రూ 8,99,085/లు వచ్చిందని పత్రికా ముఖంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు కోలా మల్లికార్జున (మల్లీ), వేమారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

## వన్నె రెడ్డి జాగృతి సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక



శ్రీకాళహస్తి, జూలై 5, మనం న్యూస్: శ్రీకాళహస్తి వన్నె రెడ్డి జాగృతి నూతన కమిటీ సమావేశం బుధవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ పరిధిలోని భరద్వాజ మహాముని తీర్థం (లోభావి )నందు నిర్వహించారు ఈ సమావేశంలో వన్నె రెడ్డి జాగృతి సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏనుకున్నారు గౌరవ అధ్యక్షులుగా బల్లోలు గోవర్ధన్ రెడ్డి మద్రాస్ గజేంద్ర రెడ్డి న్యాయ సలహాదారుడుగా సున్నపు లక్ష్మీపతి రెడ్డి అధ్యక్షులుగా మల్లెంభాకం ముని కృష్ణారెడ్డి ఉపాధ్యక్షులుగా సాంబయ్యపాలెం శివారెడ్డి మహేష్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా చింతకాయల సుధాకర్ రెడ్డి కార్యదర్శులుగా హేమంత్ రెడ్డి చిరంజీవి రెడ్డి కోశాధికారిగా కోనేరు గారి చంద్రారెడ్డి సభ్యులుగా జగదీశ్ రెడ్డి దీపక్ రెడ్డి పుదూరు శ్రీనివాసులురెడ్డి మునేందర్ రెడ్డి అశోక్ రెడ్డి చందన ప్రకాష్ రెడ్డి వినాయక రెడ్డి తదితరులు ఎన్నుకోవడం జరిగింది నూతనంగా ఎన్నుకోబడిన వన్నె రెడ్డి జాగృతి సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేసే అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి మాట్లాడుతూ పెద్దలతో సంప్రదించి త్వరలో నూతన కార్యాలయం ప్రారంభించి కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు.

## పిఎం ప్రాజెక్ట్ మానిటరింగ్ పోర్టల్ ప్రాజెక్టు అంశాలపై సమీక్ష



తిరుపతి, జూలై 5, మనం న్యూస్: ప్రధాన మంత్రి ప్రాజెక్ట్ మానిటరింగ్ పోర్టల్ నందు సూచించిన ప్రగతి , ఫై.ఎం. ప్రాధాన్యత అంశాలపై దృష్టి పెట్టాలని ఆర్ అండ్ బి ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ పి.ఎస్.ప్రద్యుమ్న సూచించారు. బుధవారం ఉదయం కేంద్ర కేబినేట్ సెక్రటరీ , ఆర్ అండ్ బి ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టర్ లకు పలుసూచనులు సూచనలు చేయగా జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి పాల్గొన్నారు. ఆర్ అండ్ బి ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించి, రైల్వేలకు భూసేకరణ , ఆటవీ అనుమతులు, ఎ పి ఐ ఐ సి భూముల వివరాలు, కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థల నిర్మాణాలు, జాతీయ రహదారుల వంటి వాటి పై పురోగతి వుండాలని సూచించారు. ఈ వర్చువల్ సమావేశంలో లాండ్ అక్విజేషన్ డి టి భాస్కర్ పాల్గొన్నారు.

## బృందావనాలను అన్నింటినీ అందుబాటులోకి తీసుకువచ్చి సంపదను సృష్టించే

# విధంగా చర్యలు తీసుకోవాలి

- మరుగుదొడ్లను అందరూ ఉపయోగించుకునే విధంగా చూడాలి
- నూతనంగా భవనాలు నిర్మించేవారు మరుగుదొడ్లు తప్పనిసరిగా నిర్మించుకునేలా క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి
- స్వామిత్ర ద్వారా జరుగుతున్న సర్వే పనులు వేగవంతంగా జరగాలి
- ప్రాధాన్యత భవనాల విషయంలో పనులను వేగవంతం చేసి ముగించాలి
- ప్లాంటేషన్ కార్యక్రమం ఈనెల 20 లోపల పూర్తి చేయాలి....
- పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి



చిత్తూరు, జూలై 5, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో పలు మార్పుల కోసం పలు కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమాలను పకడ్బందీగా ఇచ్చిన గడువు లోపల పూర్తిచేసి అందుబాటులోకి తీసుకు వచ్చి అవి సక్రమంగా పనిచేసేలా చూడాలని పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి బి. రాజశేఖర్ అన్నారు. బుధవారం సాయంత్రం కమిషనర్ లు సూర్యకుమారి, సిరి లతో కలిసి సీఈవోలు మరియు డిపిఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో నిర్మించిన బృందావనాలు 100 శాతం అందుబాటులోకి తీసుకు రావాలని అక్కడే ఇంకా ఏవైనా వసతులు అవసరమైతే వెంటనే చేయాలని అన్నారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో మరుగుదొడ్ల ఉపయోగం పూర్తిస్థాయిలో జరిగేటట్లు చూడాలని అన్నారు. చిత్తూరు జిల్లాకు సంబంధించి ఓ డి ఎఫ్ 94 శాతం ఉందని మరింతగా పెంచాలని అన్నారు. స్వామిత్ర సర్వే పనులు వేగవంతం చేయాలని సెప్టెంబర్ నాటికల్ల రెండువేల పంచాయతీలలో ఈ కార్యక్రమం పూర్తిచేయాలని ఆ విధంగా అందరూ పనిచేయాలని అన్నారు. జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్లు మరియు సర్వే వారితో సంప్రదించి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ పరిస్థితులు మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం పలు భవనాలు నిర్మాణాలను చేపట్టడం జరిగిందని ప్రాధాన్యత భవనాలను సకాలంలో పూర్తిచేసేలా సంబంధిత వారితో సహకరించుకొని వేగవంతం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా డ్వా మా ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లాలో 6వేల ఎకరాలలో చెట్లు నాటడానికి ప్రణాళికను రూపొందించడం జరిగిందని ఇప్పటివరకు 6625 ఎకరాలు గుర్తించారని దీనికి సంబంధించి 15 తేదీ లోపల గుంతలు తవ్వడం 20వ తేదీ లోపల చెట్లు నాటడం కార్యక్రమం పూర్తి చేయాలని అన్నారు. చిత్తూరు జిల్లాలో ఫైనల్ ఆర్ వో ఆర్ రెండు గ్రామాలకు సంబంధించి రేపు ఇవ్వడం జరుగుతుందని జిల్లా పంచాయతీ అధికారిని లక్ష్మీ అన్నారు. పంచాయతీరాజ్ భవనాల నిర్మాణాలను సంబంధిత శాఖల అధికారులతో కలసి వేగవంతంగా చేస్తున్నట్లు సీఈవో ప్రభాకర్ రెడ్డి వివరించారు. గుర్తించిన 6, 625 ఎకరాలలో ఈనెల 20వ తేదీ లోపల చెట్లు నాటడం పూర్తి చేస్తామని డ్వామా అధికారిని గంగాభవాని కార్యదర్శులకు తెలిపారు. అదేవిధంగా బృందావనాలను పరిస్థితులను మరింత మెరుగుపరచడం జరుగుతుందని జిల్లా వనరుల అధికారి షణ్ముగ రామ్ తెలిపారు.

## అన్నా క్యాంటీన్‌లో అన్నదాన కార్యక్రమం



కుప్పం, జూలై 5, మనం న్యూస్ : కుప్పం మండలం సంబంధించి మిట్టపల్లి పంచాయతీ మాజీ ఎంపీటీసీ, పంచాయతీ పార్టీ ఇంచార్జ్ జన్మదిన సందర్భంగా అన్న క్యాంటీన్ నందుసుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

## జగనన్న సురక్ష క్యాంప్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- ప్రతి 6 మాసాలకు అర్హులైన వారు సంక్షేమ పథకాల లబ్ధి పొందేందుకు అవకాశం కలదు
- సచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాల లబ్ది ప్రజల ఇంటి ముంగిటికి చేరుతున్నది
- జిల్లా జాయింట్ కలెక్టర్



చిత్తూరు,జూలై 5 మనం న్యూస్ : ఆగస్టు 1 వతేది వరకు జరుగు జగనన్న సురక్ష కార్యక్రమం ను ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు తెలిపారు. బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ పెనుమూరు మండలం చార్వ్యాగానిపల్లి, కామచిన్నయ్యపల్లి గ్రామాలలో జరిగిన జగనన్న సురక్ష క్యాంపెయిన్ లో జేసీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రభుత్వ యంత్రాంగం ఇంటింటికి వెళ్లి ప్రజలకు మెరుగైన సేవలుఅందిం చేందుకుశ్రీకారం చుట్టిందన్నారు. ఆగస్టు ఒకటో తేదీ వరకు జరిగేఈక్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజల ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలను అందించడం జరుగుతున్నదనన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్లివారికిఅవసరమైన ధ్రువీకరణ పత్రాలు నిమిత్తం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఈ క్యాంపుల ద్వారా పత్రాలను పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు డిఎల్డిఓ రవికుమార్ సంబంధిత మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు..

## మిస్ ఇండియా భావనకు ఘన సన్మానం

- శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ ప్రొఫెసర్లు




చంద్రగిరి, జూలై 5, మనం న్యూస్ : చంద్రగిరి స్థానిక పాతపేట అంబికా థియేటర్ దగ్గర బాలాజీ లేఅవుట్ లో నివాసముంటున్న గోపికృష్ణ లక్ష్మి దంపతుల కుమార్తె భావన మిస్ ఇండియా2023 మార్చి 25వ తేదీన బొంబాయి వేదికగా జాతీయస్థాయిలో మిస్ ఇండియా ఐకానిక్ దివా పోటీలలో మిస్ ఇండియా కిరీటాన్ని భావన సాధించింది. ఈ నేపథ్యంలో శ్రీ పద్మావతి మహిళ యూనివర్సిటీ వైస్ చాన్సులర్ భారతి, రిజిస్టర్ రజిని, బయోటెక్నాలజీ హెచ్ ఓ డి ప్రొఫెసర్ జోష్న, ప్రొఫెసర్లు జాన్ సుష్మ, కిషోర్ కళారాణి, మిస్ ఇండియా భావన ను దుశ్శాలవతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సులర్ భారతి మాట్లాడుతూ తిరుపతి శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలో సి భావన విద్యార్థి బయో టెక్నాలజీ మూడవ సంవత్సరం చదువుతున్నది. శ్రీ పద్మావతి యూనివర్సిటీకి భావన మంచి పేరు ఖ్యాతి తెచ్చిందని ఆమె కొనియాడారు. మిస్ ఇండియా భావన భవిష్యత్తులో ఇంకా అనేక విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. సమాజానికి తమ వంతు ఉపయోగపడే అంశాలలో సహకారం అందిస్తానని మిస్ ఇండియా భావన తెలిపారు.

## చికూరుపల్లి సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం



బంగారుపాలెం, జూలై 5, మనం న్యూస్: మండలం లోని చీకూరుపల్లి సచివాలయం నందు జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్‌లు సి.అమరావతి మాజీ సర్పంచి శ్రీనివాసులు బుధవారం వారి ఆధ్వర్యంలో జగనన్న సురక్షిత కార్యక్రమాన్ని అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం జగనన్న సురక్షిత భాగములు ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని ఆ సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధముగా అధికారులు ముందుండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్దేశమని ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తెలిపారు.సదరు కార్యక్రమం నందు సంక్షేమ పథకములకు అవసరమైన ధ్రువపత్రములు ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమరావతి, గుండ్లకట్టమంచి సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జడ్పీ టీసీ సోమశేఖర్ , ఎంపీటీసీ స్వాతి మరియు జ్యోతి కుమార్ , గ్రామ కన్వీనర్‌లు హంసవేని, చంద్రారెడ్డి మరియు మోగిలిరెడ్డి, ఎంపిడిఓ మధుసూధన్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ఇబ్రహీం, పంచాయతీ కార్యదర్శులు సబితా, ఉమాపతి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ మరియు ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలకి సంక్షేమ పథకాలకి అవసరమైన ధృవ పత్రములను పంపిణీ చేయడం జరిగినది.

## రామకుప్పం ఎస్ఐతో తాడోపేడో తేల్చుకుంటాం

- దళిత గిరిజన సంఘాలు సుమారు 100 మందితో రిలే నిరాహార దీక్ష ప్రారంభించిన మహాదేవి జయశంకర్ దంపతులు






కుప్పం, జూలై 5, మనం న్యూస్: రామకుప్పం నా సస్పెండ్ అయ్యేంతవరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం రామకుప్పం ఎస్సై కృష్ణయ్య ఉంచిగానపల్లి మాజీ సర్పంచ్ దళిత మాల కులానికి చెందిన జయశంకర్ ఉమాదేవి దంపతులను కోర్టు ఆవరణంలో కులం పేరుతో దూషిస్తూ ఎన్కౌంటర్ చేస్తానని బెదిరిస్తూ రౌడీ షీటర్ ఓపెన్ చేసి మీ ఇంటికి వచ్చి మీ సంగతి చూస్తానంటూ జిప్పు విప్పి నా బొచ్చు కూడా పీక్కోలేరు అన్న విషయంగా గత 23 రోజుల నుండి జరుగుతున్న నిరసన కార్యక్రమాలు ఈరోజు 25వ రోజుకు చేరుకుంటూ కుప్పం పట్టణం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు దళిత గిరిజన సంఘాల ఆధ్వర్యంలో జయశంకర్ ఉమాదేవి దంపతులు రిలే నిరాహార దీక్షను ఉదయం 11 గంటలకు భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలవేసి దీక్ష ను ప్రారంభించారు . రామకుప్పం ఎస్ఐ మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేస్తూ అతన్ని సర్వీస్ నుండి రిమూవ్ చేయాలని దళిత గిరిజన సంఘాల నాయకులు ముక్తకంఠంతో తెలియజేశారు దళితుల జోలికి వచ్చాడని రామకుప్పం ఎస్ఐతో తాడోపేడో తేల్చుకోవడానికి దళితుల గిరిజన సంఘాలు ఏకమయ్యాయి ముక్తకంఠంతో తమ ఐక్యతను చాటారు తక్షణమే అతని మీద ట్రెడిషనల్ విచారణ.. అతని మీద నా, నా అట్రాసిటీ కేసు నమోదు చేసి సర్వీస్ నుండి తొలగించేంతవరకు రోజురోజుకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అంతేగాని పిరికిపందల్లాగా పారిపోమని ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు దేవరాజ్ మాదిగ బాస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గణపతి. బాస్ జిల్లా కన్వీనర్ బాల చంద్రబాబు, దళిత సంఘం నాయకుడు రామకుప్పం నవీన్...మాల మహానాడు కంద స్వామి , ఆల్ ఇండియా బంజర సేవా సంఘం రవి నాయక్, విసికే పార్టీ బాలు, గోవిందప్ప, మహాజన సోషలిస్ట్ పార్టీ రవీంద్ర, పాపన్న, గోవిందప్ప, దెబ్బల రామచంద్ర, జయరాం, మునియప్ప, వెంకటరమణ.. వీరితోపాటు తెలుగుదేశం పార్టీ మహిళా మహిళలు, దళిత నాయకుడు రాజ్ కుమార్, కాణిపాకం వెంకటేష్, చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ పెద్ద ఎత్తున దళితులు గిరిజనులు ప్రజలు ప్రజాస్వామ్య వాదులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం ప్రభుత్వమే అభివృద్ధి చేసింది

- మండల పార్టీ అధ్యక్షులు




బంగారుపాలెం, జూలై 5, మనం న్యూస్ : బంగారుపాలెం మండలం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎన్ పి. జయ ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం తోనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగిందంటే తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలోని చిత్తూరు జిల్లా విజయ డైరీ అభివృద్ధి చెందని ఆ స్థలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఇచ్చారని అన్నారు. అలాగే చిత్తూరు లో షుగర్ ఫ్యాక్టరీ స్థలాన్ని తెలుగుదేశం పార్టీ దాతలే ఇచ్చారని అన్నారు. లేనిపోని మాటలు చెప్పుకొని ఇప్పటి ప్రభుత్వం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిని చంద్రబాబు నాయుడుని విమర్శించడం పార్టీ కార్యకర్తలను విమర్శించడం మానుకోకపోతే తెలుగుదేశం పార్టీ నాయకులు వైయస్సార్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పడము ఖాయమని మీడియా సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు ఎన్ పి. జయ ప్రకాష్. మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జనార్ధన్ గౌడ్. జెసిపి శివ. తగ్గువారి పల్లి వైస్ సర్పంచి లోకనాథ నాయుడు. మాజీ సింగల్ విండో అధ్యక్షులు హేమ చంద్ర నాయుడు. గిరిబాబు. తెలుగు యువత రమేష. పూతలపట్టు తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు కృష్ణకుమారి. మండల మహిళా అధ్యక్షులు రాధిక. దేవాని. పలువులు పార్టీ నాయకులు మీడియా సమావేశంలో తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న 9 సంవత్సరాల కాలంలో రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చెప్పండి ఘనత తెలుగుదేశం పార్టీ దేని అన్నారు. విజయ డైరీ. చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీ ఇచ్చిన దాతలు తెలుగుదేశం పార్టీ నాయకులదే అని ఎవరు గాని ఆ స్థలానికి ఇవ్వలేదని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇచ్చారని మీడియా సమావేశంలో తెలియజేశారు. ఒకవేళ వేరే ఏమైనా తాత ఇచ్చి ఉంటే నిర్భయంగా చెప్పాలని తెలిపారు. త్వరలో రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ని సీఎంగా చూడడమే తెలుగుదేశం పార్టీ కార్యకర్తల బాధ్యతని అన్నారు. వైఎస్ఆర్ ప్రభుత్వం ఆరు నెలల్లో భూస్థాపం చేయడం ఖాయమని టిడిపి నాయకులు అన్నారు మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు. సర్పంచి భర్త బాబు. చిరంజీవి. రాధాకృష్ణ. మనీ. పలువు తేజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొంగల ముఠాకు చెందిన వ్యక్తి అరెస్టు

- సుమారు 15 లక్షలు రూపాయలు 150 గ్రాముల బంగారం, 100 గ్రాముల వెండి ఒక స్విఫ్ట్ కార్ స్వాధీనం



కుప్పం, జూలై 5, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీకి సంబంధించి పోలీసులు 4వ తేదీ దొంగల ముఠా కు చెందిన ఒక వ్యక్తి ని అరెస్టు చేయడమైనది. నిందితుడు వివరాలు. జి.ఎన్..నాగరాజు, వయస్సు 65 సం.లు, నా తండ్రి పేరు లేట్ చిన్నప్ప, బొమ్మసముద్రం గ్రామం, తాయిలూరు పోస్ట్, ముళబాగలు తాలూక, కోలార్ జిల్లా, కర్నాటక రాష్ట్రం. కులం: ఎస్సీ(మాల) వృత్తి: వ్యవసాయం. నిందితుడు చీ.నాగ రాజు, వయస్సు 65 సం.లు, నా తండ్రి పేరు లేట్ చిన్నప్ప, బొమ్మసముద్రం గ్రామం, తాయిలూరు పోస్ట్, ముళబాగలు తాలూక, కోలార్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం. కులం: ఎస్సీ (మాల) వృత్తి: వ్యవసాయం అను ఇతను ఆంధ్ర మరియు కర్ణాటకరాష్ట్రములలో సుమారు 20కి పైగా కేసులలో నిందితుడుపై నిందితుడుని ఉదయ ము కుప్పం టౌన్, గవర్నమెంట్ ఆసుపత్రిసర్కిల్ వద్ద జిల్లా ఎస్పీ వారి ఆదేశాల మేరకు పలమనేరు డిఎస్పీ సుధాకర్ రెడ్డి ఆద్వర్యం లో కుప్పం సిఐ శ్రీధర్, ఎస్ఐ శివకుమార్ మరియు సిబ్బంది అరెస్టు చేసిఅతని వద్ద నుండి సుమారు 15 లక్షలు రూపాయలు విలువ చేసే 150 గ్రాముల బంగారం, 100గ్రాముల వెండి మరియు ఒక స్విఫ్ట్ కార్ స్వాదీనము చేసుకోవడమైనది. ముద్దాయి చేసిన నేరములు వివరములు.. 2021 వ సంవత్సరం సెప్టెంబర్ నెల 21 వ తేది కుప్పం మండలం, మల్లనూరు లో రాత్రి11.00 గంటల సమయములో ఒక ఇంటిలో దొంగతనము చేసినాడు. 2023 వ సంవత్సరం జనవరి నెల 23 వ తేది కుప్పం, జీడూరు గ్రామంలో కు ఒకఇంటిలో దొంగతనము చేసినాడు. 2023 వ సంవత్సరం జనవరి నెల 24 వ తేది శాంతిపురం టౌన్ ఒక ప్రొవిసినల్ షాపునందు దొంగతనము చేసినాడు.2023 వ సంవత్సరం ఫిబ్రవరి నెల 22 వ తేది రామకుప్పం టౌన్ లో ఒక టీ షాపు నందుదొంగతనము చేసినాడు.2023 వ సంవత్సరం మే నెల 07 వ తేది సోమల మండలం వీ.వడ్డిపల్లి గ్రామంలో ఒకఇంటిలో దొంగతనము చేసినాడు 2023 వ సంవత్సరం మే నెల 8 వ తేది కుప్పం టౌన్, శాంతిలేఅవుట్ లో ఇంటిలోదొంగతనము చేసినాడు.. 2023 వ సంవత్సరం మే నెల 24 వ తేది కుప్పం మంజునాథ షాపింగ్ మాల్ బట్టలుషాపు సమీపములో గల ఒక ఇంటిలో దొంగతనము 2023 వ సంవత్సరం జూన్ నెల 17 వ తేది నేను కుప్పం కొత్తపేటలో ఒక ఇంటిలోదొంగతనము . 2023 వ సంవ త్సరం జూన్ నెల 18 వ తేది పలమనేరు టౌన్ కరెంట్ సబ్ స్టేషన్ సమీపములో వున్న ఒక ఇంటిలో దొంగతనము 2023 వ సంవత్సరం జూన్ నెల 20 వ తేది కుప్పం ప్యాలస్ రోడ్డులో ఒకఇంటిలో దొంగతనము చేసినాడని అని అర్బన్ సి ఐ శ్రీధర్ తెలిపారు.

## అన్ని ఏరియాల్లో డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తాం

- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి



తిరుపతి కార్పొరేషన్, జూలై 5, మనం న్యూస్: తిరుపతి నగరంలోని అన్ని ఏరియాల్లో దెబ్బతిన్న డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్ ఇందిరానగర్లో జరుగుతున్న డ్రైనేజీ పనులను డివిజన్ కార్పొరేటర్ హనుమంత్ నాయక్, వైసిపి లీగల్ సెల్ అధ్యక్షులు ఐ.సి.ఎస్ రెడ్డి, డివిజన్ వైసిపి అధ్యక్షురాలు గంగులమ్మతో కలిసి భూమన అభినయ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి అభివృద్ధికి తమ కార్పొరేటర్లు అంతా పూర్తి స్థాయిలో పని చేస్తున్నామని, నిరంతరం ఏరియాల్లో తిరుగుతూ ప్రజల సమస్యలని అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఇందిరానగర్ సెంటర్లో నిత్యం మందుబాబులు, ఆకతాయిలతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని భూమన అభినయ్ దృష్టి తీసుకురాగా, వెంటనే పోన్ ద్వారా వెస్ట్ పోలీస్ స్టేషన్ సి.ఐ తో మాట్లాడుతూ పోలీస్ ఫికెట్ ఏర్పాటు చేయించాలని కోరడం జరిగింది. అక్కడే వున్న పోలీసులకి సూచనలు ఇస్తూ రాత్రులందు పోలీస్ గస్తీ పెంచాలన్నారు. బండ్లమిట్ట సందును పరిశీలిస్తూ అక్కడ పాడైపోయిన డ్రైనేజి వ్యవస్థను త్వరలోనే మార్పు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డీఈ రవీంద్ర రెడ్డి, డివిజన్ నాయకులు సునీల్ యాదవ్, రాజు, గౌరీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అభ్యున్నతి కొరకు కమిటీ కృషి చేయాలి

- అన్ని దేవాలయాలలో ఎస్సీ, ఎస్టీ, ప్రజలు దేవాలయాలకు రాకుండా అడ్డుకుంటే వారిపైన కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుంది
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు పకడ్బందీగా జరగాలి : జిల్లా కలెక్టర్
- ఎస్సీ ,ఎస్టీ , సమస్యలు పరిష్కరించడానికి 24/7 పోలీసులు విధులు నిర్వహిస్తారు : జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి






శ్రీ సత్య సాయి జిల్లా, జూలై 5, మనం ప్రతినిధి : జిల్లాలోనిఅన్ని దేవాలయాలలో ఎస్సీ, ఎస్టీ, ప్రజలు దేవాలయాలకు రాకుండా అడ్డుకుంటే వారి పైన క్రిమినల్ కేసులు చేపట్టడం జరుగుతుంది జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి కలెక్టర్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, జిల్లా ఎస్పీ మాధవరెడ్డి పెనుగొండసబ్ కలెక్టర్ కార్తీక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని దేవాలయాలలో ఎస్సీ, ఎస్టీ , ప్రజలు దేవాలయాలకు రాకుండా ఎవరైనా అడ్డుకుంటే వారి పైన క్రిమినల్ కేసులు చేపట్టడం జరుగుతుంది తెలిపారు. ఎస్సీ ఎస్టీ చట్టంపై ఎస్సీ ఎస్టీప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కమిటీ మెంబర్లకు సూచించారు. 15రోజుల్లోపు శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం అవసరమైన స్థలాన్ని సేకరించాలన్నారు పుట్టపర్తి ఆర్డీఓను ఆదేశించారు. వచ్చే సమావేశంలో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలోని ప్రతి ఎస్సీ ఎస్టీ గ్రామంలోనూ స్మశాన వాటిక ఉండేలా చూడాలని, స్మశాన వాటికల కోసం అవసరమైన భూమిని గుర్తించాలన్నారు. వారం రోజు లోపల పక్రియ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రతినెలా ఆయా మండలాల పరిధిలో ఒక గ్రామంలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు. ఆయా సమావేశాల తేదీ వివరాలకు సంబంధించిన జాబితాను మానిటరింగ్ కమిటీ మెంబర్లకు తెలియజేయవలసిన బాధ్యత ఆర్డీవోలు పైన తాసిల్దారుల పైన ఉన్నదని తెలిపారు. సమావేశం దష్టికి వచ్చిన ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరిత గతిన పరిష్కరించడానికి 24/7 పోలీస్ శాఖ విధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీల సమస్యలపై నిరంతరం మా పోలీస్ శాఖ కషి చేస్తుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి కషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం దష్టికి తీసుకువచ్చిన సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు కషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనం నిర్మించేందుకు భవన నిర్మాణం కోసం స్థల సేకరణ వేగవంతం చేయాలని తెలిపారు.మడకశిర నియోజకవర్గంలో చాలా గ్రామాల్లో స్మశాన వాటికలకు భూమిలేదని, స్మశాన వాటికలకు అవసరమైన భూమిని కేటాయించాలన్నారు. ఎన్ని గ్రామాల్లో స్మశాన వాటికలో ఉన్నాయి, ఎన్ని గ్రామాల్లో లేవు అనే విషయం గుర్తించి, లేని చోట స్మశాన వాటికల ఏర్పాటుకు కషి చేయాలన్నారు. అమరాపురం మండలంలో అసలైన వారికి పొసెషన్ సర్టిఫికెట్లు ఇచ్చి ఇల్లు కేటాయించారని, అయితే ఆ స్థలంలో వర్షం వల్ల నీరు చేరడంతో ఎస్సి లబ్ధిదారులంతా కమ్యూనిటీ హాళ్లలో తలదాచుకుంటున్నారని, అమరాపురం నడిబొడ్డున ప్రభుత్వం స్థలం ఉన్నదని దానిని నిరుపేదలకిచ్చి గహ నిర్మాణం పనులు చేపట్టాలని తెలిపారు. విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో స్మశాన వాటికలు లేని గ్రామాల్లో స్మశానవాటికలు ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల దష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి కషి చేయాలని కోరారు.

ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిడి శివరంగ ప్రసాద్, ఆర్డీఓలు భాగ్యరేఖ, తిప్పే నాయక్,హౌ సిపిఓ విజయ్ కుమార్, ఎస్డిపిఓల వాసుదేవన్, శ్రీలత, వరప్రసాద్, శ్రీనివాసులు, డి.ఎస్.పి పెనుగొండ హుస్సేన్ పీరా, డిఆర్డిఏ పీడి నరసయ్య, అగ్రికల్చర్ ఏడి విద్యావతి, డిటిడబ్ల్యూఈ మోహనరాము, డిఈఎస్ఓ విజయ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ అనుపమ, ఎస్సీ, ఎస్టీ కమిటీ మెంబర్లు నరసింహమూర్తి, వెంకటేశు, శ్రీనివాసులు, గంగులయ్య, సురేష్, శ్రీహరి, హిందూపురం తాసిల్దార్, సోమందేపల్లి తాసిల్దార్, కదిరి ఏవో, తదితరులు పాల్గొన్నారు.

## చలివెందల పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమం



హిందూపురం రూరల్, జులై 05, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన జగనన్న సురక్ష కార్యక్రమము బుధవారం చలివెంధల గ్రామంలో జరిగింది.వారం రోజులపాటు సచివాల సిబ్బంది వాలంటీర్లు ప్రతి గడపగడపకు వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి వారికి కావాల్సినటువంటి 11 రకాల ధ్రువీకరణ పత్రాల కోసం సర్వే చేయడం జరిగినది. మంజూరైన 11 రకాల ధవీకరణ పత్రాలను ఉచితంగా లబ్ధిదారులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించడం జరిగినది.ఈ కార్యక్రమానికి డిపిటీ తాహసిల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ నరేంద్ర కుమార్,లక్ష్మీనారాయణ రెడ్డి, వైస్ ఎంపిపి రఘునాథ్ రెడ్డి, ఈవోఆర్డి నటరాజ, మండల విస్తరణ అధికారి సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు హాజరయ్యారు.

## జగనన్న సురక్ష ఒక సువర్ణ అధ్యాయం



చిలమత్తూరు, జులై 05, మనం న్యూస్ : జగనన్న సురక్ష ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలుస్తుందని చిలమత్తూరు ఎంపీపీ పురుషోత్తం రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కోడూరులో సర్పంచ్ మురళీ మోహన్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి నిరంతరం ప్రజల సంక్షేమం గురించి ఆలోచిస్తూ కొత్త పథకాలు ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా ఇలాంటి పథకాలు లేవన్నారు. చరిత్రలో జగన్ మోహన్ రెడ్డి పరిపాలన ఒక సువర్ణ అధ్యాయంగా నిలుస్తుందని కొనియాడారు. సురక్ష లో 11 రకాల సేవలు ఉచితంగా అందించడం జరుగుతుందని, లబ్ధిదారులు ఎవ్వరూ రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఇంచార్జ్ ఎంపీడిఓ రామ్ కుమార్, సెక్రటరీ నాగరాజు, వ్యవసాయ అధికారి వంశీ కష్ణా, ఎంపిటీసీ మంజునాథ రెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు వాల్మీకి హరి, సూర్యనారాయణ, షకిర్,నాగరాజ్ స్వామి, చౌడప్ప, సచివాలయం సిబ్బంది వాలంటీర్స్, పంచాయితీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మైనార్టీల ఆత్మీయ సదస్సును జయప్రదం చేయండి



హిందూపురం రూరల్, జూలై 05, మనం న్యూస్ : ప్రియతమ శాసన సభ్యులు నందమూరి బాలకష్ణ ఆదేశాలతో ఈ నెల 10 వ తేదీన మడకశిర నియోజకవర్గంలో జరుగు ముస్లిం ఆత్మీయ మైనార్టీలు సదస్సుకు పెద్దయెత్తున ముస్లింలు పాల్గొని జయప్రదం చేయాలని ఈ రోజు హిందూపురంలో ఎమ్మెల్యే నివాసంలో జరిగిన సమావేశంలో ముస్లిం మైనార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆర్‌యంఎస్ రఫీఉల్లా, సత్యసాయి జిల్లా పార్లమెంటు మైనార్టీ సెల్ అధ్యక్షుడు భక్తర్ వలి,రాష్ట్ర మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ డైమండ్ బాబా, హిందూపురం అసెంబ్లీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు యండిఎస్ హిదయతుల్ల, పట్టణ అధ్యక్షుడు అజ్మత్ ఖాన్, ఐటిడిపి అసెంబ్లీ అధ్యక్షుడు సయ్యద్ నజీర్ అహ్మద్,మైనార్టీ జిల్లా సెక్రెటరీ హైదర్ వలి,మాజీ కౌన్సిలర్ సనాఉల్లా,జనరల్ సెక్రెటరీ మహబూబ్ ఖాన్, ఫక్రొద్దిన్, కె.యం. బాషా,బాషా,జహంగీర్ బాషా, అంజాద్ బిలాల్ అమీన్, రఫీక్, అమీన్, హసీబ్, సమిఉల్ల, జబి వుల్ల, జంషీర్ సాదిక్ హజ్రత్, అబు, బాబా ఫక్రోద్దిన్, అమీర్జాన్, నబిరసూల్, నయాజ్, ఫాజిల్, దాదాపీర్, షబ్బీర్, అతావుల్ల పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డికి ఘనస్వాగతం

చిలమత్తూరు, జులై 05, మనం న్యూస్ : హిందూపురం వైస్సార్సీపీలో తీవ్ర మార్పులకు ఆ పార్టీ అధిష్టానం శ్రీకారం చుట్టిన నేపథ్యంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనకు ప్రాముఖ్యత ఏర్పడింది. బుధవారం ఆయన అనంతపురం వెళ్తున్న సందర్భంగా బాగేపల్లి టోల్ ప్లాజా వద్ద ఆయనకు ఘనస్వాగతం లభించింది. ఈ శనివారం కళ్యాణదుర్గంలో సీఎం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు పరిశీలన కోసం మంత్రి బెంగుళూరు నుంచి వచ్చారు. మంత్రి వెంట కొత్త సమన్వయకర్త దీపికావేణు భర్త వేణుగోపాల్ రెడ్డి, సుదర్శన్ శర్మ తదితరులు వచ్చారు. ఎంపీపీ పురుషోత్తం రెడ్డి నాయకత్వంలో మండలంలోని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రామచంద్రారెడ్డి పార్టీ కార్యకర్తలను ఆప్యాయంగా పలకరిస్తూ పార్టీ కోసం అందరూ కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు. విభేదాలు పక్కనపెట్టి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి కోసం పోరాడాలని చెప్పారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తనూ పార్టీ గుర్తుపెట్టుకుంటుందని అన్నారు. ఈసారి హిందూపురంలో పార్టీ జెండా కచ్చితంగా ఎగిరివేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సమన్వయకర్త అబ్దుల్ ఘని, హిందూపురం పురుపాలక సంఘము వైస్ ఛైర్మెన్ బాలరామిరెడ్డి, మారుతీ రెడ్డి, సర్పంచులు జయశంకరరెడ్డి, మురళీ, ఎంపీటీసీ మంజునాథ్ రెడ్డి, షాకీర్, హరి, స్వామి, రామకష్ణారెడ్డి, శేఖర, లక్ష్మీపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా సచివాలయ భవన నిర్మాణ పనులు



కూడేరు, జూలై 05, (మనం న్యూస్) : ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందాలనే ఉద్దేశంతో అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసింది. సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం సాధ్యపడుతుందని అన్ని రకాల సేవలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని పాలకులు చెబుతున్నారు. సచివాలయ వ్యవస్థలో భాగంగా గ్రామ సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్ల నిర్మాణాలు చేపడతామని ప్రభుత్వం అట్టహాసంగా ప్రకటించింది. వీటి నిర్మాణాల కోసం జాతీయ ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారు.కానీ కూడేరు మండలం మరుట్ల రెండవ కాలనీలో కేవలం సచివాలయ భవన నిర్మాణం పునాదికే పరిమితమై మూడు సంవత్సరాలు అయ్యింది. సచివాలయ, ఆర్బికే, హెల్త్ సెంటర్ల నిర్మాణం పూర్తి కాక గ్రామ పరిపాలన అస్తవ్యస్తంగా తయారైంది. అసంపూర్తిగానే అసౌకర్యాల మధ్య నిర్వహ ణతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు.ఎక్కడ ఏ సేవలు అందుతు న్నాయో అర్థంకాక గ్రామ ప్రజలు అవస్థలు పడుతున్నారు.

భవన నిర్మాణంలో అసంపూర్తిగా నిలిచిపోవడానికి కాంట్రాక్టర్ యొక్క పని తీరు సరిగా లేదని భవనాల నిర్మాణానికి వచ్చిన సిమెంట్ బస్తాలు, ఇసుక ప్రయివేట్ వ్యక్తులకు అమ్ముకున్నారని, పంచాయతీ అధికారులు, కాంట్రాక్టర్ తో కుమ్మక్కయి దీనికి సహకరించారని పలు కారణాలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి.ఇంత జరుగుతున్నా మండల స్థాయి అధికారులు ఎంపిడివో, పంచాయతీ రాజ్ ఇంజనీర్, మరియు పంచాయతీ సెక్రటరీలు ఏమి చేస్తున్నారని ప్రజలు అడుగుతున్నారు.జిల్లా స్థాయి అధికారులు దీనిపై విచారణ చేసి అసంపూర్తిగా ఉన్న సచివాలయ భవనాన్ని పూర్తి అయ్యేటట్టు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## నిబద్ధతతో పని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

- హౌసింగ్ అధికారులు, సిబ్బంది కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలి
- కష్టపడి పని చేస్తున్న అధికారులు, సిబ్బందికి అభినందనలు జిల్లా కలెక్టర్



సత్యసాయి జిల్లా , జూలై 05, మనం ప్రతినిధి : గహ నిర్మాణశాఖ అధికారులు, సిబ్బంది నిబద్ధతతో పని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి పట్టణంలోని సాయి ఆరామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గహ నిర్మాణ సంస్థ 45వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1979వ సంవత్సరంలో హౌసింగ్ కార్పొరేషన్ ఏర్పడగా, 44 సంవత్సరాలు పూర్తయి 45వ సంవత్సరంలోకి అడుగు పెడుతోందన్నారు. హౌసింగ్‌లో ఒక్కో అధికారి తన సర్వీసులో అర్హత ఉన్న పేదవాళ్లకు వెయ్యికి తక్కువ కాకుండా, అంతకంటే ఎక్కువగానే ఇల్లు నిర్మిస్తున్నారని, ఇది ఎంతో గొప్ప విషయం అన్నారు. ఎంతో నిబద్ధతతో పని చేసే అధికారులు గహ నిర్మాణ శాఖలో ఉన్నారన్నారు. పోయినసారి రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో 10,000 ఇల్లు పూర్తి చేయాలని లక్ష్యం ఇవ్వడం జరిగిందని, 11 వేలకు పైగా ఇల్లు పూర్తి చేసి 100 శాతానికి పైగా అధికంగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేశారన్నారు. మళ్లీ ఇచ్చిన 15 వేల లక్ష్యానికి 83 శాతానికి పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో తీసుకుంటే ఇళ్ల నిర్మాణంలో జిల్లా ముందంజలో ఖచ్చితంగా ఉంటుందన్నారు. ఇళ్ల నిర్మాణం సకాలంలో పూర్తి చేయడం, నాణ్యతతో పూర్తి చేయడం ఎంతో ముఖ్యమని, లబ్ధిదారులకు అవగాహన కల్పించడం చేయాలన్నారు. జిల్లాలో ఇళ్ల నిర్మాణం బాగా జరుగుతోందని, బాగా పనిచేస్తున్న వారికి అభినందనలు తెలిపారు. గహ నిర్మాణ శాఖలో అధికారులు, సిబ్బంది కష్టపడి పని చేస్తున్నారని, రాబోయే సంవత్సరం పని ఇంకా ఎక్కువ ఉంటుందని, ఇందుకోసం అధికారులు, సిబ్బంది ముందుగానే సిద్ధం అయి ఉండాలని, గహ నిర్మాణ సంస్థకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా గహ నిర్మాణ శాఖలో పనిచేసే ఉద్యోగులకు చెస్, క్రికెట్, క్యారం బోర్డ్, టగ్ ఆఫ్ వార్, టెన్నిస్, మ్యూజికల్ చైర్స్, రంగోలి క్రీడలు నిర్వహించగా, క్రీడల్లో గెలుపొందిన వారికి మెమెంటో, సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, డీఈలు నాగరాజు, షామీర్ భాష, రంగనాయకులు, ఏఈలు, వర్క్ ఇన్స్పెక్టర్లు, డిఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు పెంచిన సెమిస్టర్ ఎగ్జామ్ ఫీజులను తగ్గించాలి




హిందూపురం జులై 05, మనం న్యూస్ : డిగ్రీ విద్యార్థులకు పెంచిన సెమిస్టర్ ఎక్సమ్ ఫీజులను తగ్గించాలి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ ఎస్కేయూ యూనివర్సిటీ పరిధిలో ఉన్నటువంటి డిగ్రీ విద్యార్థిని, విద్యార్థులకు 550 నుంచి ఉన్న ఫిజులను ఏకంగా ఒకటికి రెండింతలు ఫీజులు పెంచుతూ 4వ సెమిస్టర్ 1050, ఆరవ బీకాం 1950, బిబిఏ కు 2200 వరకు ఫీజులు పెంచడంతో విద్యార్థిని విద్యార్థులు ఫీజులు కట్టలేక తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థిని,విద్యార్థులకు దాదాపు పాస య్య వాళ్ళ కంటే ఫెయిల్ అయ్యేవాళ్ళు అత్యధికంగా ఉన్నారు మాస్ కార్డ్ మైగ్రేషన్ టిసి పేర్లతో డబ్బులు కట్టించుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. ఇది విద్యార్థులతో వసూల్ చేయడనికి ఎగ్జామ్ ఫిజీలు కట్టించుకుంటున్నారని తెలుస్తుదన్నారు. అదేవిధంగా ఎగ్జామ్స్ సమయం మించిపోతే 5000 నుంచి 10000 వరకు డబ్బులు చెల్లించి ఫీజు కట్టాలి. జిల్లా వ్యాప్తంగా కోట్లలో యూనివర్సిటీకి,ప్రభుత్వానికి ఎగ్జామ్ ఫీజు ద్వారా డబ్బులు చెల్లించాలి. విద్యార్థిని విద్యార్థులకు వసతి దీవెన విద్యా దీవెన ఇస్తూనే ఇస్తూ విద్యార్థులు దగ్గర వసూల్ కార్యక్రమము నిర్వహిస్తున్నారని విద్యార్థిని విద్యార్థులు జీవితాలను నాశనం చేసే పద్ధతిలో ఎస్కే యూనివర్సిటీ ముందుకు వెళ్తుంది ఈ జిల్లా వెనకబడిన ప్రాంతం ఇక్కడ ఉన్నటువంటి విద్యార్థులు అందరూ కూడా పేద మధ్యతరగతి విద్యార్థులే అలాంటి చోట కరువు స్కాలర్షిప్ లు ఇచ్చి ఆదుకోవాల్సింది పోయి విద్యార్థులతో వసూళ్ల పర్వం నిర్వహిస్తున్నారు అన్నారు. వెంటనే పెంచిన ఎగ్జామ్ ఫీజులను తగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు చంద్రశేఖర్, హర్షకుమార్, భగత్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలతో భవిష్యత్తును నిర్దేశించుకోండి

- ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వార్షికోత్సవ సభలో ప్రిన్సిపాల్ ప్రగతి



హిందూపురం, జూలై 05, (మనం న్యూస్) : ఎన్.ఎస్.పి. ఆర్. ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల వార్షికోత్సవం,చివరి సంవత్సరం విద్యార్థినులకు వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం. ప్రగతి అధ్యక్షత వహించి, మాట్లాడుతూ ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకొని భవిష్యత్తుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని విద్యార్థినులకు పిలుపునిచ్చారు. కళాశాలలో తాము జయప్రదంగా పూర్తిచేసిన ఇంటర్న్ షిప్ అనుభవంతో మరిన్ని నైపుణ్యాలు అభ్యసించి, ఉద్యోగం సంపాదించుకోవాలని కోరారు. ఇదే సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సహాయ వాణిజ్య పన్నుల అధికారి గిరిధర్, ఉర్దూ భాష సంఘ అధ్యక్షుడు రఫిక్ కళాశాల గ్రంథాలయానికి ఒక సంవత్సరం పాటు పోటీ పరీక్షలకు సంబంధించిన పత్రికల కోసం పది వేల రూపాయల మొత్తాన్ని అందజేశారు.కళాశాలలో ప్రథమ స్థానం పొందిన బి.ఎ., బి.ఎస్సీ., బి.కాం., విద్యార్థినులకు బంగారు పతకాలను ప్రకటించారు. సభ అనంతరం విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ తిరుమలమ్మ, అధ్యాపకులు డాక్టర్ శ్రీధర్, వెంకటేసులు, యశోద, శ్రీలక్ష్మి, సరస్వతి, పార్వతి, రవి నాయక్, సుమంగళి, ప్రకాష్ రావు, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు, డాక్టర్ యశోద రాణి, డాక్టర్ యశోదా దేవి, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సరస్వతి, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు, రామన్న, విద్యార్థినులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ద్వారా నిరుపేదలకు సేవలందించేందుకు బాధ్యతగా కృషి




మడకశిర, జులై 05, మనం న్యూస్ : రోటరీ క్లబ్ ద్వారా మడకశిర ప్రాంత పేదలకు సేవలు అందించేందుకు తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన మడకశిర రోటరీ క్లబ్ అధ్యక్షుడు కోర్టు మాజీ ఉద్యోగి వాల్మీకి పుట్టకామప్ప తెలిపారు. పట్టణంలోని రోటరీ క్లబ్ కార్యాలయంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకరోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు పుట్టకామప్ప మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన మడకశిరలో రోటరీ క్లబ్ ఏర్పాటుకు కషిచేసిన పెద్దలకు,ప్రముఖులకు,సంస్థ యాజ మాన్యంనకు సభ్యులకు పేరుపేరున అయన ధన్యవాదములు తెలియజేశారు. పేద విద్యార్థులకు, ప్రతిభ విద్యావంతులకు, చేయూతనివ్వడంతో పాటు సమాజ అభివద్ధికి కషి చేస్తూ రోటరీ క్లబ్ సంస్థకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే దిశగా తన శక్తికి మించి పాటు పడుతానని దైవసాక్షిగా,మనస్ఫూర్తిగా ప్రతిన భూనారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు చేప ట్టిన పుట్టకామప్పకు రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జి. తిమ్మారెడ్డి, మడకశిర టీమ్ సభ్యులు, తదితరులు శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో మడకశిర రోటరీ క్లబ్ టీమ్ 15మందితో పాటు సమాజ సేవకులు, ఉద్యోగస్తులు, ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

# వెబ్ లాండ్ ట్రాన్సాక్షన్స్‌లో పొరపాట్లు చేస్తే చర్యలు తప్పవు

- నిర్దేశిత టైం లైన్స్ లోపు రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన





కర్నూలు సిటీ, జులై 05, (మనం న్యూస్) : వెబ్ లాండ్ ట్రాన్సాక్షన్స్‌లో పొరపాట్లు చేయకూడదని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన రెవెన్యూ అధికారులను హెచ్చరించారు. కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో రీసర్వే, స్పందన తదితర రెవెన్యూ అంశాలపై సబ్ కలెక్టర్, ఆర్డీఓలు, తహశీల్దార్ లు, రీ సర్వే డెప్యూటీ తహశీల్దార్లు, డిఎల్ పిఓలతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెబ్ లాండ్ ట్రాన్సాక్షన్స్ లో పొరపాట్లు జరిగితే తహశీల్దార్లే బాధ్యులని కలెక్టర్ స్పష్టం చేశారు. గత 6 నెలల నుంచి జరిగిన వెబ్ లాండ్ ట్రాన్సాక్షన్స్ ను ఆడిట్ చేస్తామన్నారు.. ప్రతి వెబ్ ల్యాండ్ ట్రాన్సాక్షన్‌కు సపోర్టివ్ ఫైల్ కచ్చితంగా ఉండాలన్నారు.. రెవెన్యూ రికార్డుల్లో తప్పులు జరగకుండా చూడాలని, ఇష్టానుసారం చేస్తే పదేళ్ల తర్వాత అయినా సంబంధిత రెవెన్యూ అధికారి అందుకు తగిన పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందనే విషయం గుర్తు పెట్టుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు. ఆన్లైన్ లో పేర్లు పెట్టడం కానీ, తీయడం కానీ రెండిట్లో జాగ్రతగా ఉండాలన్నారు. నిర్దేశిత టైం లైన్స్ లోపు రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రీసర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా తహశీల్దార్లు, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వేయర్లు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ఆర్డీఓలు ఆర్ఓఆర్ కేసులను రెండు హియరింగ్స్ లో పూర్తి చేసేలా చూడాలన్నారు. ఆర్ఓఆర్ కేసులకు సంబంధించి కోర్టు స్టేఆర్డర్, ఇంజెక్షన్ ఆర్డర్ ఉంటేనే డిస్ప్యూట్ రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. అలా కాక పోతే రెండు హియరింగ్స్ లోపు పూర్తి చేసేలా చూడాలని ఆర్డిఓలకు సూచించారు. స్పందనలో 90శాతం రెవెన్యూ, పంచాయతీ రాజ్ సమస్యలు వస్తున్నాయనన్నారు. ఎండార్స్మెంట్ ఇస్తున్నారు కానీ, ఇచ్చిన ఎండార్స్మెంట్ పట్ల అర్జీదారుడు సంతప్తి శాతాన్ని పెంచే దిశగా చర్యలు తీసువడంతో పాటు అర్జీదారుని పిలిపించి వారి చేతికి ఎండార్స్మెంట్ ఇవ్వడంతో పాటు కార్యాలయంలో కూడా ఒక కాపీ ఉంచుకోవాలని,అలాగే రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక దష్టి సారించాలన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే డిప్యూటీ తహశీల్దార్లు అప్పీల్స్ తీసుకోవడం లేదని, ఏడి సర్వే, కల్లూరు తహశీల్దార్, కెఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లచే ఈ అంశంపై రీసర్వే డిప్యూటీ తహశీల్దార్లకు శిక్షణ ఇస్తామన్నారు. అబాది భూముల సర్వేకు సంబంధించి మొత్తం 67గ్రామాలకు గాను ఫేజ్-1 ద్వారా పూర్తి అయిన 43 గ్రామాలకు గ్రౌండ్ వాలిడేషన్ పూర్తి చేసి ఫైనల్ ఆర్ఓఅర్ 41 గ్రామాలకు ఇచ్చామని మిగితా గ్రామాలు గ్రౌండ్ వాలిడేషన్, 13 నోటిఫికేషన్ పెండింగ్ ఉన్నాయని వాటిని డిఎల్పిఓలు, తహశీల్దార్లు ఒక వారం రోజులలోపు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. స్పందన రీఓపెన్ కేసులు ఇప్పటి 24 ఉన్నాయని, జగనన్నకు చెబుదాంకు సంబంధించి 16 పెండింగ్ (10-ఆదోని, 7-ఆర్డీఓ, కర్నూలు, 7-ఆర్డీఓ, పత్తికొండ) ఉన్నాయన్నారు. ఆర్ఓఆర్ కేసులు నిర్ణీత హియరింగ్స్ పెట్టుకొని పూర్తి చేయాలన్నారు. సర్వేకు సంబంధించి వచ్చిన అర్జీలకు నేరుగా ఎండార్స్మెంట్ ఇవ్వకుండా సంబంధిత తహశీల్దార్లతో ఇచ్చేలా చూడాల న్నారు. హౌస్ సైట్స్‌కి సంబంధించి ప్రభుత్వ భూములను గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ నాగేశ్వర రావు, కర్నూలు ఆర్డిఓ హరిప్రసాద్, పత్తికొండ ఆర్డిఓ మోహన్ దాస్, సర్వే ఏడి రామ్మోహన్, డిపిఓ నాగరాజు నాయుడు, డిఎల్పిఓలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరించండి

- జిల్లా కేంద్రంలో 10, 11వ తేదీల్లో 36 గంటల ధర్నాను జయప్రదం చేయండి



ఎమ్మిగనూరు, జూలై 05, మనం న్యూస్ : అంగన్వాడి వర్కర్ల అపరిస్కతి సమస్యను పరిష్కరించాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు బి గోవర్ధనమ్మ ఎస్ నాగలక్ష్మి సిఐటియు డివిజన్ కార్యదర్శి బి రాముడు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో 10, 11వ తేదీల్లో ధర్నా చౌక్ వద్ద 36 గంటల పాటు నిర్వహించు ధర్నాలు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు దాటినప్పటికీ ఐసిడిఎస్ పథకానికి కేంద్రంలో కావాల్సిన నిధులు కేటాయించడం లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీసం 26,000 అందించాలని, బాలింతలకు పిల్లలకు పెంచాలని, అంగన్వాడీలకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ యూనియన్ నాయకులు మల్లేశ్వరి నీరజ శైలజ సుమిత్ర భారతి అరుణ శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో సీనియర్ పాత్రికేయుడు మృతి





వెల్దుర్తి, జూలై 05, (మనం న్యూస్) : కష్ణగిరి మండల సీనియర్ పాత్రికేయుడు నాగయ్య (57) మంగళవారం రాత్రి గుండెనొప్పికి గురై కన్ను మూశాడు. వెల్దుర్తి రాణితోటలో నివాసముంటున్న నాగయ్యకు, భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. నాగయ్యకు మూడు నెలల క్రితం గుండె నొప్పి రావడంతో ఆరోగ్యశ్రీ, ద్వారా స్టంట్ వేయించుకుని కోలుకుని తిరిగి పాత్రికేయ విధులు నిర్వహించేవాడు. మంగళవారం రాత్రి భోజనం చేసిన తర్వాత గుండెనొప్పికి గురైన నాగయ్యను కర్నూలు ఆసుపత్రికి తరలించేలోపు దారి మధ్యలోనే మృతి చెందాడు. వెల్దుర్తి, కష్ణగిరి మండలాలలలో 30ఏళ్లుగా విశాలాంధ్ర, ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ దినపత్రికలలో పనిచేసిన నాగయ్య ప్రస్తుతం కష్ణగిరి మండల ఆంధ్ర, అక్షర దినపత్రిక విలేకరిగా సేవలందిస్తు న్నాడు. నాగయ్య మరణవార్త విన్న వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్య దర్శి చెరుకులపాడు, ప్రదీప్రెడ్డి మత దేహానికి నివాళులర్పించి అంత్యక్రియల నిమిత్తం తక్షణ సాయమందించాడు. కష్ణగిరి ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి, వెల్దుర్తి వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సుంకన్న, కష్ణగిరి టీడీపీ జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కేఈ జయన్న, మండల అధ్యక్ష, కార్యదర్శులు మద్రి శ్రీరాములు, గురుస్వామి, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి నవీన్ మాదిగ, కష్ణగిరి మండలం వివిధ పార్టీలకు చెందిన మండల, గ్రామ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు మతుడికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆంధ్ర అక్షర ఏపీ బ్యూరో డోన్ అచారి, వెల్దుర్తి, కష్ణగిరి, డోన్ మండలాల పాత్రికేయులు మృతునికి, నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మదు స్వభావి, మంచివాడు, సమాజ సేవలో, నిమగ్నమైన పాత్రికే యుడిని కోల్పోయామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

## హెచ్చరిక బోర్డులను తీసివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



నంద్యాల ప్రతినిధి. జూలై 05, (మనం న్యూస్) : నంద్యాల వక్ఫ్ స్థలాలలో అధికారులు పెట్టిన హెచ్చరిక బోర్డులను దౌర్జన్యంగా తీసి వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నంద్యాల ముస్లిం జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. నంద్యాల ముస్లిం జేఏసీ కన్వీనర్ పి. అతావుల్లా ఖాన్ మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం నంద్యాల నూనెపల్లి జామియా మసీదుకు చెందిన 231, 47 , 22 సర్వే నెంబర్లలో గల వక్ఫ్ స్థలాలలో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని సమాచారం అందుకున్న రాష్ట్ర వక్ఫ్ బోర్డు అధికారులు అక్రమ కట్టడాలను కూల్చివేయడం జరిగింది. అక్రమ కట్టడాలను కూల్చివేసిన చోట వక్ఫ్ బోర్డు అధికారులు హెచ్చరిక బోర్డులను వేయడం జరిగింది. కానీ కొంతమంది అక్రమార్కులు రాత్రికి రాత్రికి హెచ్చరిక బోర్డు తీసివేయడం జరిగింది. వక్ప తలాల హెచ్చరిక బోర్డులను తొలగించిన వారిపై నంద్యాల జిల్లా కలెక్టర్, నంద్యాల జిల్లా ఎస్పీ , వక్ప బోర్డు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. నంద్యాల ముస్లిం జేఏసీ కో కన్వీనర్ గన్నీ కరీం మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి వక్ఫ్ స్థలాలను పరిరక్షించాలని అదే విధంగా వక్ప స్థలాలలో కంచెను ఏర్పాటు చేసి కబ్జాకు అన్యాక్రాంతమైన వక్ఫ్ స్థలాలను వక్ప బోర్డు అధికారులు వారి అధీనంలోకి తీసుకొని పేద ముస్లింలకు, ముస్లిం సమాజ అభివద్ధి కొరకు ఈ వక్ఫ్ స్థలాలు ఉపయోగపడే విధంగా వాటిని పరిరక్షించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల ముస్లిం జేఏసీ ట్రెజరర్ ఇద్రిస్ షేక్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నాయకులు మస్తాన్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లా, పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ కరిముల్లా , యువ నాయకుడు నూరుల్లా పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణం కొరకు రూ.50,000 వేలు విరాళం

- ఇచ్చిన మండల నాయకులు దేశాయ్ ప్రహ్లాద ఆచారి



కౌతాళం, జులై 05, (మనం న్యూస్) : మండల కేంద్రమైన కౌతాళం గ్రామంలో వెలిసిన శ్రీ సుంకేసుల పరమేశ్వరి గంగపుత్ర (బెస్త)సేవా సంఘం వారి ఆలయ నిర్మాణం కోసం మండల నాయకులు దేశాయ్ ప్రహ్లాద్ ఆచారి 50000/- రూపాయలను విరాళంగా ఆలయ సభ్యులైన వెంకోబా, ఉమాపతి,ఈరన్న వారికి అందజేశారు. ఈ కార్యకమంలో కౌతాళం సర్పంచ్ పాల్ దినకర్,వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి,చౌదరి బసవ, ఉప సర్పంచ్ సక్కరి తిక్కయ్య, వడ్డే రామన్న మాజీ సర్పంచ్ అవతారం, సమ్మద్,వార్డ్ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు షాపుల హోరు... కర్ణాటక మద్యం జోరు





- గ్రామాలలో జోరుగా కర్ణాటక మద్యం అమ్మకాలు
- యథేచ్ఛగా బెల్ట్ షాపుల నిర్వహణ
- మద్యం మత్తులో సామాన్యుల కుటుంబాలు విలవిలా
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
- మామూళ్ల మత్తే కారణమా?

క్రిష్ణగిరి, జూలై 05, (మనం న్యూస్) : గ్రామాల్లో మద్యం గొలుసు దుకాణాలను పూర్తిస్థాయిలో తొలగించామనిప్రభుత్వంపదేపదేచెబుతున్న. ఆచరణలో మాత్రం పరిస్థితి దీనికి భిన్నంగా ఉంది.క్రిష్ణగిరి మండలంలో అనేక గ్రామాల్లో, గొలుసుదుకాణాలు నడుస్తున్నాయి. గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్టుషాపుల సమయపాలన లేకుండా తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు మద్యం అందుబాటులో ఉంటుంది. గ్రామాల్లోని కూలీ పనులు చేసుకునే నిరుపేదలు బెల్టుషాపులకు అలవాటుపడి కూలీ పనులకు సైతం పోకుండా నిత్యం గ్రామాల్లో మద్యం మత్తులో ఉంటున్నారు. మద్యానికి బానిసైన కుటుంబాలు అప్పుల పాలై రోడ్డున పడుతున్నాయి. చేసిన కష్టమంతా తాగుడికే దారపోస్తున్నారు. ముఖ్యంగా యువత మద్యానికి ఆకర్షితుల వుతున్నారు. గ్రామాల్లో ఎక్కువగా ప్రజల మధ్య అల్లర్లు, గొడవలు జరుగడానికి మద్యం కూడా ప్రధాన కారణమే, క్రిష్ణగిరి మండలంలోని అనేక గ్రామాలలో కర్ణాటక మద్యం ఏరులై పారుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. .కర్ణాటక నుంచి మద్యం కొనుగోలు చేసి సరిహద్దు గ్రామాలకు తీసుకెళ్లి అక్రమంగా విక్రయిస్తున్నట్టు వినికిడి. మండల పరిధిలోని కంబాలపాడు, తోడ్చేడ్, సంఘాల, పుట్లూరు, చుంచ్ఎర్రగుడి పలు అనేక గ్రామాలలోని గొలుసు దుకాణాలలో కర్ణాటక మద్యం అమ్మకాలు జరుగుతున్నట్టు సమాచారం. గ్రామాలలో బెల్ట్ షాపులను ఏర్పా టు చేస్తూ లేసెల్‌గా మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. ఒక్కో బాటిల్‌పై రూ.50నుంచి రూ.100 వరకు అదనంగా వసూలు చేస్తూ మందుల బాబులను నిలువు దోపిడీ చేస్తున్నారు.పట్టణాల్లో ఉండాల్సిన మద్యం దుకాణాలు నేడు పల్లెల్లో వీధి వీధికి ఒకటి వెలుస్తున్నాయి. దీంతో ఉదయం నుంచి మొదలుకొని రాత్రి వరకు మద్యం అమ్మకాలు జోరుగా సాగుతుండడంతో బెల్టుషాపులతో మద్యం ఏరులై పారుతోంది. బెల్టుషాపులు లేవని అధికారులు చెబుతున్నా అవి లెక్కల వరకే పరిమితమవుతున్నాయి. బెల్టు షాపులను, మద్యం అక్రరవాణాను అరికట్టేలా చర్యలు తీసుకోవాల్సిన పోలీస్, ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంతో బెల్టుషాపు నిర్వాహ కులకు హద్దు లేకుండా పోతుంది. దీంతో వారి వ్యాపారం మూడు ఏపీ బ్రాండ్స్, ఆరు కర్ణాటక బ్రాండ్స్‌గా కొనసాగుతోంది. గ్రామాలలోని బెల్టుషాపుల్లో విచ్చలవిడిగా కర్ణాటక మద్యం అమ్మకాలు కొనసాగుతు టెళ్లు, కిరాణషాపులు బెల్టు షాపులుగా తయారవుతున్నాయి. మండంలో దాదాపుగా అన్ని గ్రామాల్లో ఒకటి నుంచి రెండు బెల్టు షాపులు నిర్వహణ కొనసాగుతుందంటే పోలీస్, ఎక్సైజ్ అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న వారిపై దాడులు జరుపుతున్న పోలీసులు కళ్ళ ముందే నడుస్తున్న, బెల్టు షాపులను నియంత్రించ లేకపోవడంతో సర్వత్ర విమర్శలకు, తావిస్తోంది. మద్యం షాపుల యజమానులు కొంతమంది అధికారులకు, మామూళ్లు ముట్టజెప్పి బెల్ట్ షాపులను కొనసాగిస్తున్నారన్న విమర్శలున్నాయి. ఎవరైనా ఫిర్యాదు చేస్తే నామ్ కే వాస్తేగా వెళ్లి తనిఖీలు చేపట్టి కొంత మద్యం, సీజ్ చేయడమే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న వాదనలు ఉన్నాయి.మామూళ్ల మత్తులో, సంబంధిత అధికారులు చూస్తూ చూడనట్టు వ్యవహరించడంతో బెల్ట్ షాపులకుకాసుల వర్షం కురిపిస్తుంది. ఇకనైనా ఎక్సైజ్ శాఖ తో పాటు పోలీస్, సంబంధిత, అధికారులు వెంటనే స్పందించి బెల్ట్ షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకుని, ప్రజలు, యువత మద్యానికి బానిస కాకుండా కఠినమైన ఆంక్షలు విధించాలని, మండల ప్రజలు కోరుతున్నారు.

## మండల కార్యాలయంలో ఉపాధి హామీపై ఎంపీడీవో సమీక్ష



కౌతాళం, జులై 05, (మనం న్యూస్) : కౌతాళం ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరం నందు బుధవారం రోజున మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పని చేయుచున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్స్ లతో 1) లేబర్ రిపోర్టింగ్ 2) ఆధార్ సీడింగ్ 3) ఎన్ఎంఎంఎస్ యాప్ 4) హార్టికల్చర్ ప్లాంటేషన్స్ క్రింద పిట్టింగ్ ప్లాంటింగ్ 5) ఎస్ డబ్ల్యూపిసి షెడ్‌ల నిర్మాణములు, తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఎంపిడివో/ ప్రోగ్రామ్ ఆఫీసర్ సుబ్బ రాజు, అడనపు కార్యక్రమ అధికారి జుబీర్ అహ్మద్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ రఫీక్ హాజరైన టెక్నికల్ అసిస్టెంట్స్, కంప్యూటరు ఆపెరేటర్స్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి



నంద్యాల ప్రతినిధి, జూలై 05, మనం న్యూస్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు జగ నన్న సురక్ష పథకం దోహదపడుతుందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల పట్టణం 3,4,5,6వ వార్డ్ సచివాలయ పరిధిలోని జగన్ అన్న సురక్ష ద్వారా లబ్ధిపొందిన 1,540 మంది లబ్దిదారులకు సరిఫికేట్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి , ఎంఎల్సి ఇసాక్ , మున్సిపల్ ఛైర్మెన్ మాబున్నిసా, ఏపీ ఎస్పీడీసీఎల్ రాష్ట్ర డైరెక్టర్ శశికళ రెడ్డి, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్ పామ్ షావలి, కౌన్సిలర్లు సమ్మద్, తబ్రేజ్, ఆరిఫ్,పురందర్ కుమార్. కో ఆప్షన్ సభ్యులు సలాముల్లా, పడకండ్ల సుబ్రమణ్యం, మాజీ కౌన్సిలర్ భీమినిపల్లె వెంకట సుబ్బయ్య, వైసీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సురక్ష పథకం ప్రవేశపెట్టిందని, సంక్షేమ పథకాలు అందని వారికి ఇంటింటికి వలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది వెళ్లి అన్ని రకాల సర్టిఫికెట్లను ఇంటికే అందజే స్తార న్నారు. దరఖాస్తు చేసుకున్న ఏడు రోజుల్లో ప్రతి ఒక్కరికి జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కార్డు, ఫోన్ నెంబర్ లింకు, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలన్నింటికీ అందజే స్తారని జేసీ చెప్పారు. సురక్ష పథకం ద్వారా ఆగస్టు నెల వరకు ఏ సమస్య ఉన్నా వలంటీర్లకు తెలియజేయాలని, ఇంటింటికి తిరిగినప్పుడు పూర్తి సమాచారం ఇవ్వాలని బాండ్లు అందజేసేటప్పుడు పూర్తి ఉచితంగా అందజేస్తా రని వివరించారు.

# 25 మందికి ఫిజికల్ డైరెక్టర్లుగా పదోన్నతి



కర్నూలు సిటీ, జులై 05, (మనం న్యూస్) : నంద్యాల చెక్ పోస్ట్ దగ్గర ఉన్న సెయింట్ జోసెఫ్ పాఠశాలలో జరిగిన పదోన్నతుల కౌన్సెలింగ్ లో భాగంగా 2018 డి.ఎస్.సి లో వ్యాయామ ఉపాధ్యాయులుగా చేరి బి.పి.ఈ.డి ఉన్న 25 మందికి ఎస్.ఏ. ఫిజికల్ డైరెక్టర్లుగా పదోన్నతులను పొందారని జిల్లా ఏ.పి.పి.ఈ.టి. ఎస్.ఏ .పి.ఈ. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మయ్య, ముఖ్య కార్యదర్శి వెంకటేశ్వర్లు ప్రమోషన్ పొందిన వారిని అభినందించారు. కర్నూల్ విద్యాశాఖ అధికారి డాక్టర్ రంగారెడ్డి, కర్నూల్ డివిజన్ ఉపవిద్యాశాఖ అధికారి హనుమంతరావు వీరికి ప్రమోషన్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సెలింగ్ లో నంద్యాల జిల్లా వ్యాయాము ఉపాధ్యాయ సంఘ ముఖ్య కార్యదర్శి రవికుమార్, ప్రధానోపాధ్యాయులు, డీఈఓ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. డీఈఓ డాక్టర్ రంగారెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న వెంటనే ఫిసికల్ డైరెక్టర్లు గా ప్రమోషన్ పొందడం చాలా అభినందించదగ్గ విషయమని, ఏ గొడవలు లేకుండా కౌన్సెలింగ్ లో సహకరించిన అసోసి యేషన్ నాయకులను అభినందించారు. ప్రమోషన్ పొందిన వారు మరింత ఉత్సాహం తో కొత్త పాఠశాలలో పనిచేయాలన్నారు.

## రేపటి నుంచి అంతర్ పాఠశాల ఫుట్‌బాల్ పోటీలు




కర్నూలు సిటీ, జులై 05, (మనం న్యూస్) : ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియంలో అంతర్ పాఠశాలల ఫుట్బాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ వై. శ్రీనివాసులు తెలిపారు. ట్రోఫీతో పాటు వ్యక్తిగత బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. దూర ప్రాంతాలనుంచి వచ్చే క్రీడా కారులకు స్టేడియంలో వసతి భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఏడో తేదీ సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

- ఎంఈఓ వెంకటేష్ నాయక్



ప్యాపిలి, జులై 05, మనం న్యూస్ : విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఎంఈఓ వెంకటేష్ నాయక్ ఉపాధ్యాయులను హెచ్చరించారు. మండలంలోని జలదుర్గం, రామకష్ణాపురం, రంగాపురం, మాధవరం, గార్లదిన్నె గ్రామంలో పాఠశాలను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు ఉదయము 9 గంటల లోపల పాఠశాలలో తప్పని సరిగా హాజరుకావాలని, జగనన్న విద్యా కానుక ప్రతి విద్యార్థి దగ్గర ఉండేటట్టు చూసుకోవలెను. నాడు నేడు పనులు వేగవంతం చేయాలని, పాఠశాలలో విద్యార్థులు యూనిఫామ్ అందరూ వేసుకు నేటట్లు చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం పాటించాలిని ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలలో ఉండాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

## రాత్రి 10.30 గంటల తర్వాత షాపులు మూసేయాలి

- నిబంధనలు అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు
- డీఎస్పీ కేశప్ప



మదనపల్లి క్రైమ్, జులై 5, మనం న్యూస్: మదనపల్లిలో రాత్రి 10:30 గంటల తర్వాత తప్పకుండా షాపులు మూసేయాలని డిఎస్పీ కేశప్ప స్పష్టం చేశారు. ప్రతిరోజు ఎక్కడో ఒక చోట గొడవలు, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, మహిళలపై దాడులు, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని వాటిని నియంత్రించడానికి, ప్రజలు, వ్యాపారులు పోలీసులకు సహకరించాలని కోరారు. నిబంధ నలు పాటించకపోతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని డిఎస్పి కేశప్ప హెచ్చరించారు. బుధవారం మదనపల్లి డి.ఎస్.పి కార్యాల యంలో వన్ టౌన్ సిఐ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో పట్టణంలోని బెంగుళూరు బస్టాండు, చిత్తూరు బస్టాండు, ఆర్టీసీ బస్టాండు, నీరుగట్టు వారిపల్లి, కదిరి రోడ్డు, బెంగుళూరు రోడ్డు,నెహ్రూ బజారు, దేవలం వీధి, రీడింగ్ రూమ్ వీధి, అప్పారావు వీధులలో రాత్రి పదిన్నర తర్వాత వ్యాపారాలు నిర్వహించే, హోటల్లు, టీ హోటల్లు, తోపుడు బండ్ల వ్యాపారులతో, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి కేశప్ప మాట్లాడుతూ మదనపల్లి పట్టణం రోజు రోజుకు అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, వివిధ ప్రాంతాలు, రాష్ట్రాలు జిల్లాల నుంచి వ్యాపారులు, ఇతరత్రా వ్యక్తులు వచ్చి స్థిరపడ్డారన్నారు. వారంతా ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించడానికి, శాంతి భద్రతల సమస్య తలెత్తుకున్న ఉండేందుకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజల మాన ప్రాణ, ఆస్తులకు నష్టం కలగకుండా ఉండేందుకు రాత్రి పదిన్నర గంటలు అయితే దుకాణాలను మూసి వేసి నేరాలు జరగకుండా ఉండేందుకు పోలీసులు ఘటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే వ్యాపారులు. రాత్రి పదిన్నర గంటలకే దుకాణాలు మూసి పోలీసులకు సహకరించాలని చెప్పారు. పదిన్నర తర్వాత దుకాణాలు తెరిస్తే నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా రాత్రి పదిన్నర గంటల తర్వాత మందు బాబులు, జులాయి యువకులు, రోమియోలు, రోడ్లపైకి వచ్చి బైక్ రేసింగ్ లు, తాగి అల్లర్లు చేయడం గొడవలకు పాల్పడడం చేస్తున్నట్లు ఇటీవల కాలంలో చోటు చేసుకున్న పరిణామాల వల్ల ఫిర్యాదులు అందాయని చెప్పారు. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు.. పోలీసులు నిఘా వ్యవస్థను పెంచి నేరాల నియంత్రణకు కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఇకపై తాగి రోడ్లపైకి వచ్చి గొడవలు చేస్తే కేసుల నమోదు చేయడమే కాకుండా వారిపై రౌడీ సీట్లు తెరుస్తామని తెలిపారు.. పోలీసులకు సహకరించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సు రామకృష్ణ, పట్టణంలోని వివిధ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయుడు శంకర్‌కి ఎమ్మెల్సీ ఘన సన్మానం







రామకుప్పం, జూలై 5, మనం న్యూస్ : రామకుప్పం మండలం మానేంద్రం గ్రామ మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుడు శంకర్ ని బుధవారం ఎమ్మెల్సీ భరత్ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భరత్ మాట్లాడతూ మనేంద్రం ఎం.పి.యు.పి పాఠశాల నందు పనిచేస్తున్న ఉపాధ్యాయుడు శంకర్ పది సంవత్సరాల విధులు పూర్తిచేసుకుని ఇటీవల బదిలీపై వెళ్లడం ఆయన సేవలను గుర్తించి దంపతులకు సన్మానించడం జరిగిందన్నారు సి. ఎం వై. ఎస్ జగనన్న ప్రవేశ పెట్టిన నాడు నేడు వంటి కార్యక్రమాల ద్వారా పనులు చాలా అభివృద్ధి జరిగిందన్నారు ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లేష్ మీడియం చదువులు టై బెల్ట్ షూలు బ్యాగులు నాణ్యతతో మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనపథకం వంటి సౌకర్యాలు ఉన్నాయి కాబట్టి తల్లితండ్రులు అందరూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాబు రెడ్డి స్థానిక సర్పంచ్ ఉషా మోహన్ రెడ్డి మండల ఎంపీపీ సుబ్రహ్మణ్యం, మురుగేష్, దండపాణి, శివ ప్రకాష్, అశోక్, సెల్వం, మండల ఉపాధ్యాయులు, రామచంద్రన్, విజయ్, నంద కుమార్, లలిత, జగన్నాథం, సురేష్, మోహన్, దేవ, సూర్య పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు, జూలై, 05, జులై 05, (మనం న్యూస్): అంగన్వాడీ కేంద్రాలను అన్ని విధాలా అభివద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సిడిపిఓలతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న సమస్యలను చర్చిస్తూ 360 అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్లు లేవని, 151 కేంద్రాలలో పనిచేయని మరుగుదొడ్లు మరమ్మత్తులు చేయించాలని, 481 కేంద్రాలలో నీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని, 306 కేంద్రాలలో విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయిస్తామని కలెక్టర్ తెలిపారు. 81 కేంద్రా లను నాడు–నేడు కింద చేపట్టడం జరిగిందని పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఇందులో కొన్నింటికి ప్లాన్ నందు మరుగుదొడ్లు చూపెట్టలేదని వాటిని ఏజెన్సీ లతో మాట్లాడి నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొన్ని అంగన్వాడీ కేంద్రాలలో నేల కంటే కిందకి ఉన్న వాటిని సరి చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు టీచర్లు, ఆయాలు కొరతను భర్తీ



చేస్తామని, వంట పాత్రల సామాగ్రి, బరువు చూసే స్కేలు, పసిపిల్లల



బరువు తూచే పరికరము కొని పంపిణీ చేస్తామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేసే ఆయాలు, వంట మనుషులు, టీచర్లు విధులు సరిగా నిర్వర్తించని యెడల కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే పోలీస్ కేసులు పెట్టి విచారణ జరిపి ఉద్యోగాల నుండి తీసివేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా, శశి శిశు సంక్షేమ అధికారినీ ఉమామహేశ్వరి, సిడిపిఓలు పాల్గొన్నారు.

# టీడీపీ గెలిస్తే కర్నూలుకు పరిశ్రమలు





- టిజి భరత్

కర్నూలు సిటీ, జులై 05, (మనం న్యూస్) : తెలుగుదేశం పార్టీ గెలిస్తే కర్నూలుకు పరిశ్రమలు తీసుకొస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి టిజి భరత్ అన్నారు. నగరంలోని జొహరాపురంలో ఆయన ఇంటింటి పర్యటన చేపట్టి ప్రజలను కలిశారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు ప్రజలకు అందజేసి తెలుగుదేశం పార్టీ మొదటి విడత మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. కర్నూల్లో ఇండస్ట్రియల్ జోన్ ఉందని తాను గెలిచిన వెంటనే కర్నూలుకు పరిశ్రమలు తీసుకొస్తానన్నారు. చంద్రబాబు నాయుడు గెలిస్తే రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. పారిశ్రామికవేత్తగా తనకున్న అనుభవంతో కర్నూలుకు పరిశ్రమలు తీసుకువచ్చి ఇక్కడి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. తనను ఒక్కసారి గెలిపిస్తే కర్నూలు ప్రజల భవిష్యత్తు బాగుండేలా చూసుకుంటానన్నారు. వార్డు పర్యటనకు వచ్చిన టిజి భరత్ తో స్థానికులు రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్తు, త్రాగునీటి సమస్యలను చెప్పుకున్నారు. దోమల బెడద తీవ్రంగా ఉందన్నారు. అధికారులు క్షేత్రస్థాయికొచ్చి పరిశీలిస్తే ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుస్తాయని ఈ సందర్భంగా టిజి భరత్ చెప్పారు. వర్షాకాలంలో అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందని.. అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మోహన్, వెంకటేష్, మాదవస్వామి, శ్రీనివాసులు గౌడ్, వెంకటేష్ గౌడ్, తిమ్మోజి, శ్రీనివాసులు, శాంతమ్మ, షేకున్నిసా, గరీబా బి, వెంకట్ రెడ్డి, విజయుడు, తిమ్మప్ప, చిట్టెమ్మ, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి






ఓర్వకల్లు, జులై 05, (మనం న్యూస్) : పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి పనులను వేగవంతం చేయాలని డ్వామా పిడి, మండల ప్రత్యేక అధికారి అమర్నాథ్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న అభివద్ధి పనులు, పథకాలను ఆయన సందర్శించి పరిశీలించారు. సోమయాజుల పల్లె గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతిరోజు పని గంటలు పాటించి రూ.272 వేతనం పొందాలని కూలీలకు సూచించారు. ఉపాధి పథకం ద్వారా చేసిన పనులకు సంబంధించి వేతనాలు విడుదల అయ్యాయని, త్వరలో కూలీల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. హుసేనాపురం గ్రామంలోని జగనన్న కాలనీలో నిర్మిస్తున్న గహాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం ఓర్వకల్లు మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి అభివద్ధి పనులపై సమీక్షించారు. ఎంపీడీవో శివ నాగ ప్రసాద్, ఎంఈఓ సునంద, హౌసింగ్ ఏఈ రామయ్య, ఏపీవో కుమార సాయినాథ్, ఇంజనీరింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్పెషల్ సమ్మరీ రివిజన్, 2024ను పకడ్బందీగా నిర్వహించండి




- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన



కర్నూలు సిటీ, జులై 05 : స్పెషల్ సమ్మరీ రివిజన్, 2024 ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి సజన సంబంధిత అధికారులను ఆదేశించారు. బుదవారం మినీ కాన్ఫరెన్స్ హల్ లో స్పెషల్ సమ్మరీ రివిజన్, 2024 లో భాగంగా జిల్లా లోని ఇఆర్ఓస్, ఎఇఆర్ఓస్ ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ లతో సమీక్ష ఎన్నికల చట్టాల పైన మరియు రివిజన్లో చేపట్టవలసిన కార్యక్రమాలపై శిక్షణ నిర్వహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్. జి.సజన. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సజన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసినటువంటి ఎస్ఎస్ఆర్ 2024 షెడ్యూల్ ప్రకారం ప్రతి కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించి ఓటర్ల జాబితాలో సవరణకు సంబంధించి ఫార్మ్ 6, 7, 8 లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న 5200 దరఖాస్తులను త్వరితగతిన విచారించి ఓటర్ల జాబితాలో నమోదు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఓటుకు అర్హత ఉన్న ప్రతి వారిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. 18 సంవత్సరాల నుండి21 సంవత్సరంల వయసు కలిగిన వారికి వయసు ధ్రువీకరణ పత్రాన్ని కూడా పరిశీలించి ఓటరుగా నమోదు చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో బిఎల్ఓ లకు ఈఆర్ఓలు జులై 20 లోపల శిక్షణ ఇవ్వాలన్నారు. బిఎల్వోలు హౌస్ టు హౌస్ వెరిఫికేషన్ జూలై 21 నుండి ఆగస్టు 21 వరకు సమగ్రంగా చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను సెప్టెంబర్ 29 లోపల పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. అక్టోబర్ 28,29, నవంబర్ 18,19 తేదీలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంను జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ముఖ్యమైన కూడలిలో నిర్వహించాలన్నారు. 2024 జనవరి 5వ తేదీ నాటికి ఓటర్ల తుది జాబితాను ప్రచరణ చేయాలన్నారు. ఇఆర్ఓలు క్షేత్రస్థాయిలో బిఎల్ఓలకు ఫారం 6,7,8, లపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఒకే ఇంటిలో పది ఓట్లకు మించి ఉన్న ఇండ్లను క్షేత్రస్థాయిలో త్వరితగతిన పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు ఓటర్లను సుమోటోగా తొలగించకుండా పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. ఎలెక్టోరల్ రోల్, అవసరమైన పోలింగ్ స్టేషన్ల మార్పు తదితర అంశాలపై కూడా దష్టి సారించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రానున్న సాధారణ ఎన్నికలను దష్టిలో పెట్టుకొని పైన పేర్కొన్న కార్యక్రమా లన్నిటిని ఎంతో క్షుణ్ణంగా మరియు సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, నగరపాలక కమిషనర్ భార్గవ్ తేజ, డిఆర్ఓ నాగేశ్వర రావు, కర్నూలు,పత్తికొండ ఆర్డీవోలు, జిల్లాలోని ఇఆర్ఓస్, ఎఇఆర్ఓస్ ఎన్నికల సూపరిండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి చేసిన పనులను ప్రారంభించండి

- కమిషనర్ హరిత
- ప్రజలు కోరిన పనులకు ప్రాధాన్యత ఇవ్వండి
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్



తిరుపతి కార్పొరేషన్, జూన్ 5, మనం న్యూస్: తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇప్పటికే పూర్తి చేసిన పనులను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేలా వెంటనే ప్రారంభోత్సవాలకు సిద్దం చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారిచేసారు. ప్రజలు కోరిన పనులకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి సూచించారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఇంజనీరింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఇప్పటికే దాదాపు పూర్తి కావొచ్చిన ఎమ్మార్ పల్లె మాస్టర్ ప్లాన్ రోడ్డు, ఆటోనగర్ మెయిన్ రోడ్, గ్రాండ్ వరల్ రోడ్, 7వ డివిజన్ సచివాలయం, ఎస్వీ మ్యూజిక్ కాలేజ్ ఫ్రీ లెఫ్ట్, టౌన్ క్లబ్ ఫ్రీ లెఫ్ట్, కోర్ట్ మార్గం ఫ్రీ లెఫ్టులను అదేవిధంగ పూర్తి కావొస్తున్న ఇన్నర్ రోడ్లను కూడా త్వరగా పూర్తి చేసి రోజుల వ్యవధిలో ప్రారంభోత్సవాలకు సిద్దం చేయాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసనసభ్యుల దృష్టికి ప్రజలు తీసుకొచ్చిన పనులను పరిశీలించి వాటికి ప్రాధాన్యత ఇచ్చి పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. చేపట్టాల్సిన పనుల వివరాలను తయారు చేసి అనుమతులు పొందెందుకు సిద్దం చేయాలన్నారు. నగరంలో జరుగుతున్న పనులను ఇంజనీ రింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ సమావే శంలో తిరుపతి నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డిఈలు విజయకుమార్ రెడ్డి, రవీంద్రరెడ్డి, సంజీవ్ కుమార్, దేవిక, గోమతి, మహేష్, నరేంద్ర పాల్గొన్నారు.

## అభివృద్ధి పథకాలు అందించడం సిఎం జగనన్నకే సాధ్యం

- ఎమ్మెల్సీ భరత్....







రామకుప్పం, జూలై 5, మనం న్యూస్ : రామకుప్పం మండలం మానేంద్రం గ్రామపంచాయితీ సచివాలయంలో బుధవారం జగనన్న సురక్షా కార్యక్రమం జరిగింది ఈ భాగంగా 11 రకాల సేవలకు సంబందించి లబ్ధిదార్లకు ఉచితంగా ధ్రువ పత్రాలు అందించడం జరిగినది. ఈ కార్య క్రమంలో కుల ధృవీకరణ పత్రాలు 79, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు83 , కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రాలు 0, బియ్యం కార్డులు 23, మరియు ఆధార్ మొబైల్ నెంబర్ లింక్ 05 మొదలైన సేవల దృవపత్రాలు మొత్తంగా 191 అందించడం జరిగిందని నియోజకవర్గం ప్రత్యేకధికారి చిన్నారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్ నియోజక వర్గ స్థాయి ప్రత్యేక అధికార చిన్నారెడ్డి, మండల స్థాయి ప్రత్యేక అధికారి పురుషోత్తం మండల ఎంపీపీ సుబ్రమణ్యం స్థానిక సర్పంచ్ ఉషారాణి చంద్రమోహన్ రెడ్డి మండల కన్వీనర్ బాబు రెడ్డి మండల కో కన్వీనర్ చంద్రారెడ్డి ఎంపిడిఓ రాధాకృష్ణ తహసీల్దారు మురళీ వార్డు సభ్యులు, ఇతర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## రికార్డులు లేని ద్విచక్ర వాహనాలు సీజ్

మదనపల్లి క్రైమ్, జూలై 5, మనం న్యూస్ : మదనపల్లి పట్టణంలో పలు ప్రాంతాల్లో పట్టుబడిన రికార్డులు లేని ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు టూ టౌన్ సీఐ మురళీకృష్ణ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల మేరకు... మదనపల్లి పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎలాంటి ఆధారాలు లేకుండా విడిచి వెళ్లిన ద్విచక్ర వాహనాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఇలా పలు ప్రాంతాల్లో రికార్డులు లేని ద్విచక్ర వాహనాలను గుర్తించడం జరిగిందన్నారు. సదరు వాహనాలను సీజ్ చేసి స్టేషన్ కు తరలించామన్నారు. ఎవరివైనా ద్విచక్ర వాహనాలు అందులో ఉన్నట్లయితే అందుకు తగిన రికార్డులు తీసుకొని స్టేషన్ కు వస్తే పరిశీలించి ఆ వాహనాలను వారికి అప్పగించడం జరుగుతుందన్నారు. ఒకవేళ ఎవరూ రానట్లయితే సదరు వాహనాలకు త్వరలోనే వేలం నిర్వహిస్తామని తెలిపారు.



# అండర్సన్ అవుట్..!

## యాషెస్ సిరీస్ మూడో టెస్టుకు జట్టును ప్రకటించిన ఇంగ్లండ్..

యాషెస్ సిరీస్‌లో మూడో టెస్టు కోసం ఇంగ్లండ్ జట్టును ప్రకటించింది. ఆస్ట్రేలియాతో మూడో టెస్టు నేడు (గురువారం) నుంచి హెడింగ్లీ (లీడ్స్)లో మొదలుకానున్నది. ప్రస్తుతం ఈ సిరీస్‌లో ఇంగ్లండ్ 0-2తో వెనుకంజలో ఉంది. మూడో టెస్టులో ఓడినా.. లేదంటే మ్యాచ్ డ్రాగా ముగిసినా యాషెస్ కప్ ఆస్ట్రేలియాకే దక్కుతుంది. ఈ పరిస్థితుల్లో యాషెసును కాపాడుకునేందుకు తప్పనిసరిగా మూడో టెస్టులో తప్పక గెలవాల్సిన పరిస్థితి.

ఈ క్రమంలో మూడోటెస్టు కోసం జట్టును ప్రకటించిన బోర్డు.. సీనియర్ బౌలర్ జేమ్స్ అండర్సన్‌తో పాటు యువ ఫాస్ట్ బౌలర్ జోష్ టమ్‌పై వేటు వేసింది. అదే సమయంలో వైస్ కెప్టెన్ ఒలీపోప్ గాయం కారణంగా మొత్తం సిరీసుకు దూరమయ్యాడు. ముగ్గురి ప్లేస్‌లో క్రిస్ వోక్స్, మార్క్వుడ్, మొయిన్ అలీని తిరిగి జట్టులోకి తీసుకున్నది. అండర్సన్ చివరి రెండు టెస్టుల్లో మూడు వికెట్లను మాత్రమే తీయగలిగాడు. ఇదిలా ఉండగా మార్క్వుడ్ ఇప్పటి వరకు ఇంగ్లండ్ తరఫున 28 టెస్టులు ఆడాడు. మొత్తం 90 వికెట్లు తీశాడు. చివరిసారిగా ఇంగ్లండ్ తరఫున డిసెంబర్ 2022లో పాక్తో టెస్ట్ మ్యాచ్ ఆడాడు.

ఇక క్రిస్ వోక్స్ ఏడాది తర్వాత మ్యాచ్ ఆడబోడుతున్నాడు. చివరిసారిగా మార్చి 2022లో వెస్టిండిస్తో జరిగిన మ్యాచ్‌లో కనిపించాడు. వోక్స్ 45 టెస్టుల్లో 130 వికెట్లు పడగొట్టాడు. సెంచరీ సహాయంతో 1,675 పరుగులు కూడా చేశాడు. మరో వైపు ఒలీపోప్ భుజం గాయం కారణంగా సిరీసుకు దురయ్యాడు. అతని పేస్‌లో మూడో స్థానంలో ఎవరు బ్యాటింగుకు దిగుతారనే ప్రశ్నార్థకంగా మారింది. ఇంగ్లండ్ స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్‌ను జట్టులోకి తీసుకోకపోవడంతో హ్యారీ బ్రూక్‌ను మూడో స్థానంలో బ్యాటింగుకు పంపే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

మూడో టెస్టుకు ఆస్ట్రేలియా జట్టు..

జాక్ క్రాలీ, బెన్ డకెట్, హ్యారీ బ్రూక్, జో రూట్, జానీ బెయిర్‌స్టో, బెన్ స్టోక్స్ (సీ), మొయిన్ అలీ, క్రిస్ వోక్స్, మార్క్ వుడ్, ఒలీ రాబిన్సన్, స్టువర్ట్ బ్రాడ్.

# చీఫ్ సెలెక్టర్‌గా అజిత్ అగార్కర్ ఎంపిక..

## రూల్స్‌ను బీసీసీఐ బ్రేక్ చేసిందా..?



భారత జట్టు మెన్స్ క్రికెట్ టీం సెలక్షన్ కమిటీ చీఫ్ సెలెక్టర్గా భారత మాజీ ఫాస్ట్ బౌలర్ అజిత్ అగార్కర్ని బీసీసీఐ నియమించిన విషయం తెలిసిందే. నాలుగు నెలల నుంచి ఖాళీగా ఉన్న పోస్టులను ఎట్టకేలకు బీసీసీఐ మంగళవారం భర్తీ చేసింది. ఇంతకు మందు చీఫ్ సెలెక్టర్గా కొనసాగిన చేతన్ శర్మ ఓ టీవీ న్యూస్ ఛానెల్ స్టింగ్ ఆపరేషన్ చేయడంతో తప్పుకోవాల్సి వచ్చింది. అప్పటి నుంచి శివసుందర్ దాస్ను తాత్కాలిక చీఫ్ సెలెక్టర్గా వ్యవహరిస్తున్నారు. అయితే, అజిత్ అగార్కర్ను చీఫ్ సెలెక్టర్గా ఎంపిక చేసేందుకు బీసీసీఐ రూల్స్ బ్రేక్ చేసిందనే విమర్శలు వచ్చాయి.

అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ కమిటీలో ఇప్పటికే సుబ్రొతో బెనర్జీ (ఈస్ట్ జోన్), ఎస్ శరత్ (సౌత్ జోన్), శివసుందర్ దాస్ (ఈస్ట్ జోన్), సలీల్ అంకోలా (వెస్ట్ జోన్) ఉన్నారు. అగార్కర్ స్వస్థలం వెస్ట్ వెస్ట్ జోన్ పరిధిలోకి వస్తుంది. ఒకే జోన్ నుంచి ఇద్దరు సెలెక్టర్లు కొనసాగుతున్నారు. వెస్ట్ జోన్ నుంచి సలీల్ అంకోలా తర్వాత అగార్కర్ ఎంపికయ్యాడు. నార్త్ జోన్, సెంట్రల్ జోన్ నుంచి ఎవరూ లేరు. వాస్తవానికి అన్ని ప్రాంతాల నుంచి సెలెక్టర్లు ఉండాలి. కానీ, నార్త్, సెంట్రల్ జోన్ నుంచి ఎవరూ సెలెక్టర్ పదవి కోసం దరఖాస్తు చేసుకోలేదు.

ఈ పరిస్థితుల్లో ఐదు జోన్ల నుంచి ఐదుగురు సెలెక్టర్లను నియమించే పాత పద్ధతిని పక్కన పెట్టడం తప్ప బీసీసీఐకి మరోమార్గం లేకపోయింది. లోధా కమిటీ సిఫారసుల మేరకు ఈశాన్య జోన్ను ఏర్పాటు చేశారు. ఒక ప్రాంతం నుంచి ఇద్దరు సెలక్టర్లను ఎంపిక చేయడంలో భారత క్రికెట్ బోర్డు ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆర్ఎం లోధా కమిటీ సిఫారసుల ప్రకారం.. తయారైన బీసీసీఐ రాజ్యాంగంలో ప్రాంతీయ ప్రాతిపదికన సెలెక్టర్ల నియమానికి సంబంధించి అలాంటి నియమం లేదని, ఈ పరిస్థితుల్లో బీసీసీఐ ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని పేర్కొన్నాయి.

వాస్తవానికి లోధా కమిటీ ముగ్గురు సెలెక్టర్లను మాత్రమే ఉండాలని సిఫారసు చేసింది. అయితే, దీన్ని బీసీసీఐ అంగీకరించ లేదు. ఐదుగురు సెలెక్టర్ల సంప్రదాయాన్ని కొనసాగిస్తూ వస్తున్నది. జూన్ 22న సెలక్షన్ కమిటీ చైర్మన్ పదవికి దరఖాస్తులను ఆహ్వానిస్తూ బీసీసీఐ ప్రకటన జారీ చేసింది. ఇందులో ఏ జోన్ నుంచి దరఖాస్తు చేసుకోవాలో మాత్రం పేర్కొనలేదు. చీఫ్ సెలెక్టర్ పదవి కోసం దరఖాస్తు చేసుకునే వ్యక్తి కనీసం ఏడు టెస్టులు, లేదంటే 30 ఫస్ట్క్లాస్ మ్యాచ్లు, లేదా 10 వన్డేలు, 20 ఫస్ట్క్లాస్ మ్యాచులు ఆడిన అనుభవం ఉండాలని ప్రకటనలో పేర్కొంది.

అలాగే, ఆ ఆటగాడు ఐదేళ్ల క్రితమే రిటైర్ అయ్యి ఉండాలనే నిబంధన విధించింది. బీసీసీఐ చాలా సంవత్సరాలుగా వివిధ జోన్లకు సమ ప్రాధాన్యం కల్పించింది. ఇదిలా ఉండగా.. అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ వెస్టిండీస్తో జరిగే టీ20 సిరీస్కు భారత జట్టు ఎంపిక చేయనున్నది. సెలక్షన్ కమిటీ సమావేశం ఈ వారం చివరలో జరుగనున్నది. వెస్టిండీస్లో భారత్ రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్లు ఆడనుంది.

# డైరెక్టర్ కమ్ హీరోగా ధనుష్..

## 50 షూటింగ్ అప్డేట్ లుక్ అదిరిందంతే

డి 50 వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ . ఈ స్టార్ హీరో ఇప్పటికే అరుణ్ మథేశ్వరన్ డైరెక్షన్లో కెప్టెన్ మిల్లర్ చేస్తున్నాడని తెలిసిందే. యాక్షన్ థ్రిల్లర్ జోనర్లో వస్తోన్న ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది. ఇదిలా ఉంటే ఇప్పటివరకు హీరోగా, సింగర్గా అభిమానులను ఎంటర్టైన్ చేసిన ధనుష్ ఈ సారి తనలోని దర్శకుడిని కూడా పరిచయం చేసేందుకు రెడీ అయ్యాడు. స్వీయ దర్శకత్వంలో డీ50వ (డి 50) సినిమా చేస్తున్నట్టు గతంలోనే ప్రకటించగా.. తాజాగా ఈ మూవీ షూటింగ్ అప్డేట్ అందించాడు.

డి 50 షూటింగ్ షురూ అయింది. షూటింగ్ అప్డేట్ ఇస్తూ లాంఛ్ చేసిన లుక్లో ధనుష్ గుండుతో మెడలో రుద్రాక్షమాల వేసుకొని కనిపిస్తున్నాడు. ధనుష్ ఇందులో గ్యాంగ్స్టర్గా కనిపించబోతున్నట్టు ఇన్సైడ్ టాక్. ఈ చిత్రంలో టాలీవుడ్ యువ హీరో సందీప్ కిషన్ కీలక పాత్రలో నటిస్తున్నట్టు ఇప్పటికే ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తోంది. సందీప్ కిషన్ ఈ మూవీలో ధనుష్కు సోదరుడిగా కనిపించబోతున్నాడని టాక్ నడుస్తోండగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ చిత్రంలో కాళిదాస్, దుషారా విజయన్ కీ రోల్స్ లో నటి స్తున్నారు. సన్ పిక్చర్స్ బ్యాన్స్ భారీ బడ్జెట్తో తెరకెక్కిస్తున్నారు.ధనుష్ హిందీలో నటిస్తున్నాడు. దీంతోపాటు ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో మరో సినిమా కూడా చేయనున్నాడు. ఆనంద్ ఎల్ రాయ్, ధనుష్ కాంబోలో రాబోతున్న మూడో సినిమా ఇది.ఇదిలా ఉంటే కెప్టెన్ మిల్లర్లో కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్, కోలీవుడ్ భామ ప్రియాంక అరుళ్ మోహన్, సందీప్ కిషన్, నివేదితా సతీశ్, ఆర్ఆర్ఆర్ ఫేం ఎడ్వర్డ్ సొన్నెన్బ్లిక్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో పాన్ ఇండియా కథాంశంతో తెరకెక్కుతున్న కెప్టెన్ మిల్లర్ ఈ ఏడాది చివరలో విడుదలవనున్నట్టు సమాచారం.




# సమంత ఏడాది బ్రేక్

పాన్ ఇండియా స్టార్ హీరోయిన్ సమంత రీసెంట్ గానే శాకుంతలం చిత్రంతో అయితే పలకరించగా ఈ చిత్రం భారీ ప్లాప్ అయ్యింది. మరి ఈ చిత్రం అనంతరం ఇప్పుడు సామ్ ఖుషి అలాగే ప్రైమ్ వీడియో సెన్సేషనల్ సిరీస్ సిటాడెల్ లతో అయితే ఇపుడు బిజీగా ఉంది. మరి తన ప్రొఫిషినల్ లైఫ్ లో బిజీగా ఉన్న సమంత లేటెస్ట్‌గా అయితే తన పర్శనల్ లైఫ్‌లో ఏడాది వరకు బ్రేక్ తీసుకోవాలని డిసైడ్ అయ్యిందట. అయితే సమంత ఇప్పుడు ఈ ఏడాది బ్రేక్‌ని ఖుషి, అలాగే సిటాడెల్ సిరీస్ కంప్లీట్ అయ్యాక తీసుకోనుండగా ఈ గ్యాప్ లో తన హెల్త్ పై కేర్ తీసుకోనుంది అని తెలుస్తుంది. సమంత గత కొన్నాళ్లుగా మాయొ సైటిస్ అనే వ్యాధితో బాధపడు తున్న సంగతి తెలిసిందే. దానికి ఆమె చికిత్స కూడా తీసు కుంటుంది. అయితే ఈ ట్రీట్మెంట్ కోసమే ఇపుడు సమంత ఏడాది బ్రేక్ తీసుకోవాలని డిసైడ్ అయ్యిందట. ఆ ట్రీట్మెంట్ అయ్యాకే మిగతా ప్రాజెక్ట్‌లు ఓకే చేస్తుంది అని లేటెస్ట్ సమాచారం.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.